A UNIQUE BOOK ON USAGE OF

Word World Series

ADJECTIVES

వాడుకలో ఉన్న అన్ని విశేషణ పదములు చేర్చబడినవి.

ఒకే SUFFIX తో ఉన్న పదములు 93 జాబితాలుగా రూపొందించబడినవి.

665 పద...


పైపదములు 969 ఇంగ్లీషు మరియు తెలుగు వాక్యాలలో ప్రయోగించబడినవి.

V. VENKATESWARLU, B.Com.

A Unique Book On USAGE OF ADJECTIVES

VEMULA VENKATESWARLU, B.Com.,
J. A. O. (A.P.S.E.B.),
H. No. 24-33, P. Subba Reddy Nagar,
CHIRALA-523 155.

Editor : MUNGARA KOTESWARA RAO, M.A.,
Janapriya Publications, TENALI-522 201.



Phone No. : 08644-23037.



జనప్రియ పబ్లికేషన్స్
అగ్నికులక్షత్రియులవారివీధి-II, గంగానమ్మపేట, తెనాలి-1.

A UNIQUE BOOK ON USAGE OF

ADJECTIVES

By : Vemula Venkateswarlu, B. Com.,

ముద్రణ : జనవరి, 1995.	Edition : JANUARY, 1995.
అన్ని హక్కులు : జనప్రియ పబ్లికేషన్స్, తెనాలి-వారివి.	All rights reserved by : Janapriya Publications-Tenali.
వెల : రూ॥ 15-00.	Price : Rs. 15-00.
ముఖ చిత్రము : ఎల్. రమేష్‌బాబు, విజయవాడ-2.	Cover Design : L. Ramesh Babu, Vijayawada-2.
ముద్రణ : పవన్ ప్రింటర్స్, తెనాలి-1.	Printed at : Pavan Printers, Tenali-1.
ముఖచిత్ర ముద్రణ : సౌందరమ్ ప్రింటర్స్, మద్రాస్-21.	Cover Printers : Soundaram Printers, Madras-21.

ప్రతులకు : For Copies :

Janapriya Publications,

Agnikula Kshatriyulavari Street-II,

Ganganamma Pet, TENALI-522 201.

CONTENTS (విషయ సూచిక)

విషయము :			పేజి
ముందుమాట			
SET :	1	....table	5
"	2	... rable	7
"	3	....sible	9
"	4	... ssible	10
"	5	....sable	11
"	6	....icable	12
"	7	....tible	13
"	8	....nable	13
"	9	....lable	15
"	1	... ible	16
"	1	....able	17
"	1	....gant(gent)	19
"	1	....stant	20
"	14	....tent	20
"	15	....quent	22
"	16	....nent	22
"	17	....lent	23
"	18	....dent	24
"	19	....rent	25
"	20	....cent	26
"	21	....lent	27
"	22	....tty	28
"	23	....tory	29
"	24	....tary	31
"	25	....nary	31
"	26	....some	32
"	27	....ghty	34
"	28	... gic	34

విషయము :			పేజి
SET :	29	... eedy	35
"	30	... like	35
"	31	....ly	36
"	32	....sy	37
"	33	....bby	38
"	34	....rate	38
"	35	....nate	39
"	36	....mate	41
"	37	....tic	42
"	38	....pathetic	42
"	39	....matic	43
"	40	....stic	44
"	41	ic	45
"	42	....ssive	46
"	43	....sive	47
"	44	....ctive	49
"	45	....rative	51
"	46	....lative	52
"	47	....tive	52
"	48	... less	55
"	49	....light	56
"	50	....right	57
"	51	....lar	57
"	52	....ternal	58
"	53	....tional	59
"	54	....ormal	60
"	55	....nal	60
"	56	....ral	61
"	57	....tal	62

విషయము :			పేజి	విషయము :			పేజి
SET :	58	.. cial	63	SET :	77	... nous	87
"	59	... ficial	64	"	78	.. mous	88
"	60	... tial	65	"	79	.. lous	89
"	61	... ctual	66	"	80	....vious	90
"	62	... tual	67	"	81	....ous	91
"	63	....sual	67	"	82	....ring	94
"	64	... ual	68	"	83	... sing	95
"	65	....licit	69	"	84	....ting	96
"	66	....tical	70	"	85	....ding	97
"	67	....dical	71	"	86	... king	99
"	68	....sical	71	"	87	....ling	99
"	69	....cal	72	"	88	....ning	100
"	70	....ful	73	"	89	... ming	101
"	71	....cious	78	"	90	....shing	102
"	72	....rious	80	"	91	....ish	102
"	73	....tious	82	"	92	....most	103
"	74	....rous	84	"	93	....ast	104
"	75	....nious(neous)	85				
"	76	....dious	87				

ముందు మాట

విశేషణములు (adjectives) భాషలో విశేషమైన ప్రాముఖ్యతను కలిగియున్నవి. వాటి అర్థములు మఱియు వాక్యములందు వాటి ప్రయోగములు తెలిసికొనుట వలన అందమైన మఱియు అర్థవంతమైన వాక్యములను అవలీలగా వ్రాయవచ్చును. పాఠకుల పఠనాసక్తిని పెంచుటకు ఈ 'విశేషణము'లను కొన్ని జాబితాల రూపములో అందించుట జరిగినది.

మా Word world series లోని.... 1) "Usage of ADVERBS, 2) Usage of ADJECTIVES, 3) Usage of VERBS, 4) Usage of PREPOSITIONS" అను నాలుగు పుస్తకములలో.... ఇది రెండవది! యూసేజ్ అఫ్ "యాడ్‌వెర్బ్స" అను పుస్తకము ఇపటికే వెలువడియున్నది.

ఆంగ్గభాష నేర్చుకొనదలచిన వారికి ఈ పుస్తకములు పూర్తిగా ఉపయోగపడగలవని విశ్వసిస్తూ....మీ....

—వెలుల వెంకటేశ్వర్లు

A UNIQUE BOOK ON USAGE OF ADJECTIVES

SET-1 ....table

stable : నిలకడయైన;స్థిరమైన; firm and steady; firmly established

Ex 1) India has a stable government(ఇండియా స్థిరమైన ప్రభుత్వ మును కలిగియున్నది).2) Indira needs a stable job (ఇందిర నిలకడ యైన ఉద్యోగమును కోరుచున్నది).

notable : ప్రసిద్ధమైన; ప్రాచుర్యముగల; గుర్తించదగిన; deserving to be noticed; remarkable.

Ex. 1) Mother Therissa is a very notable woman (మదర్ థెరీసా చాలా ప్రసిద్ధి చెందిన మహిళ). 2) Sinha gave a notable reason for what he did (సిన్హా తాను చేసిన పనికి గుర్తించదగిన కారణము చెప్పెను). 3) There were several notable guests on the dias (వేదికపై ఎందఱో ప్రసిద్ధమైన అతిథులున్నారు).

portable : తేలికైన; సులభముగా. తీసుకొనిపోదగిన; చిన్నదైన; able to be carried; not fixed.

Ex. : Seshu always keeps a portable transister radio with him (శేషు చిన్నదైన ట్రాన్సిస్టర్ రేడియోను ఎల్లప్పుడూ తనతో వుంచు కొనును).

reputable: పేరుపడిన;గౌరవించదగిన;respectable; well thought of.

Ex. : Tatas and Birlas are reputable businessmen (టాటాలు, బిర్లాలు గౌరవించదగిన వ్యాపారస్థులు).

respectable : గౌరవనీయమైన;పూజ్యనీయులైన; deserving respect; of good character and fair social position.

Ex.: 1) Abhilash earned crores by respectable means(అభిలాష్ గౌరవనీయమైన పద్ధతుల లో కోట్లు గడించెను). 2) Vavilala is a respectable leader (వావిలాల గారు పూజ్యులైన నాయకులు).

acceptable: సమ్మతమైన;అనుకూలమైన;worth accepting; welcome.

Ex. : This rain is very acceptable to the crops (ఈ వాన పంటలకు చాలా అనుకూలమైనది).

adaptaple : వివిధ పరిస్థితులకు అనుకూలముగా మారిపోగల; willing or able to change to fit in with different circumstances.

Ex. : The children are usually very adaptable (పిల్లలు చాలా తేలికగా పరిస్థితులకు అనుకూలముగా మారిపోగలరు).

adjustable : సరిపుచ్చుకొనెడు; చక్కబెట్టుకొనదగిన; మార్చుకొనదగిన: able to be adjusted.

Ex. : This car has adjustable seats (ఈ కారుకు మార్చుకొనదగిన సీట్లు కలవు).

creditable : ఘనమైన; గణ్యమైన; గౌరవప్రదమైన; bringing honour or respect.

Ex. : Jurassic Park is a creditable film ('జురాసిక్ పార్క్' ఘనమైన చిత్రము).

marketable: అమ్మదగిన;అమ్మే; fit to be sold; that can be sold.

Ex. : These goods are marketable (ఈ వస్తువులు అమ్మదగినవి).

excitable : చిటికెలో స్పందించు; ప్రేరణ చెందు; ప్రకోపింపబడు; easily becoming excited or upset

Ex. : Baby Shamili is easily excitable (బేబీ షామిలి తేలికగా చిటికెలో స్పందించును).

equitable : న్యాయమైన; ధర్మబద్ధమైన; fair and just.

Ex. : Justice Reddy gives eqvitable judgements (జస్టిస్ రెడ్డిగారు ధర్మబద్ధమైన తీర్పుల నిత్తురు).

indisputable : ఆక్షేపరహితమైన; నిస్సందేహమైన; not able to be denied; that cannot be disputed.

Ex. : Ahalya has indisputable character (అహల్య ఆక్షేప రహితమైన శీలమును కలిగియున్నది).

profitable : లాభదాయకమైన; సఫలమైన; giving profit.

Ex. : Now a days shares business is quite profitable (ఈ రోజులలో షేర్స్ బిజినెస్ ఎంతో లాభదాయకమైనదిగా నున్నది).

inevitable : అనివార్యమైన; తప్పనిసరియైన; quite necessary.

Ex. : 1) Oneday the death is inevitable to anybody (ఎవరికైనను ఒక రోజు మరణము తప్పనిసరి). 2) Failure is inevitable to lazy people (సోమరిపోతులకు అపజయము అనివార్యము).

predictable : ముందుగానే చెప్పదగిన; able to be foretell

Ex. : His anger can be predictable (అతని కోపమును ముందుగానే చెప్పగలము).

SET-2 ....rable

durable : మన్నికగల; దృఢమైన; able to last; lasting.

Ex. : This cloth is not durable (ఈ బట్ట దృఢమైనదికాదు).

curable : నయము కాగల; సాధ్యమైన; able to be cured.

Ex. : Leprosy is a curable disease now a days (కుష్ఠు ఇప్పుడు నయముకాగల వ్యాధి).

bearable : భరించతగిన ; ఓర్వదగిన; able to be endured.

Ex.:Is your head ache bearable?(మీ తలనొప్పి భరించతగినదేనా)

admirable : ప్రశంసనీయమైన; ఉత్తమమైన; extremely good; causing admiration.

Ex. : Suman's behaviour is admirable towards ladies (స్త్రీల పట్ల సుమన్ ప్రవర్తన ప్రశంసనీయమైనది).

deplorable : దుఃఖకరమైన; శోకపూరితమైన; that is deplored; very bad.

Ex. : Slums in twin cities are in a diplorable state (జంట నగరాలలోని మురికి వాడలు దుఃఖకరమైన స్థితిలో నున్నవి).

repairable : బాగుచేయతగిన;చక్కపెట్టదగిన; able to be put right.

Ex.:That TV can be repairable(ఆ టీ.వి బాగుచేయతగినదిగానున్నది).

comparable : పోల్చదగిన; సమానమైన; that can be compared.

Ex. : Kamalhasan and Rajanikanth are not comparable. Their actions are quite different (కమల్‌హాసన్ మరియు రజనీకాంత్ పోల్చ తగినవారుకారు. వారి నటనలు పూర్తిగా వేరైనవి).

endurable : సహించగల; తాళగల; able to be borne or tolerated.

Ex. : The pain due to heart attack is not endurable (గుండె పోటువలన ఏర్పడే నొప్పి సహించదగినది కాదు).

incurable : స్వస్థతకాని; మానని; కుదరని; not curable.

Ex. : Aids disease is incurable (ఎయిడ్స్ స్వస్థతకాని వ్యాధి).

sufferable ; సహించదగిన; తాళగూడిన; bearable.

Ex, ; Is this sufferable? (ఇది సహించదగినదా?).

separable : విడదీయతగిన; వేఱుచేయదగిన; that can be separable.
Ex. : Water is not separable from the milk (నీరు పాలనుండి విడదీయతగినదికాదు.)

preferable : ఉత్తమమైన; ఎంచదగిన; మేలైన; more desirable
Ex. : 1) Gold is preferable for making ornaments (ఆభరణముల తయారీకి బంగారము మేలైనది). 2) Telugu is preferable among languages (భాషలలో తెలుగు ఎన్నదగినది).

memorable : అతిప్రసిద్ధమైన; మఱువరాని; గుర్తుంచుకోదగిన; worthy of being remembered.
Ex. : Dr. Rajasekhar's marriage with Jeevitha is one of the memorable events in his life (డా॥రాజశేఖర్‌కు జీవితతో వివాహము అతని జీవితములోని మఱువరాని సంఘటనలలో ఒకటి).

tolerable:సహించగల;సహ్యమైన; that can be tolered; fairlygood.
Ex. : 1) Sita is tolerable for any provocation (ఏ విధముగా కోపము పుట్టించినను సీత సహించగలదు). 2) Ongole is a tolerable town (ఒంగోలు ఒక సహ్యమైన పట్టణము).

considerable: పరిశీలించతగిన;చెప్పుకోదగిన;విస్తారమైన;great;much.
Ex. : 1) Maharastra suffered considerable loss due to earthquake (మహారాష్ట్ర భూకంపము వలన విస్తారమైన నష్టమునుపొందెను). 2)Manohar celebrated his daughter's marriage at a considerable expense (మనోహర్ తన కుమార్తె పెళ్లిని చెప్పుకోదగినంత ఖర్చుతో జరిపించెను).

discoverable:గోచరమయ్యే;తెలుసుకోదగిన;that can be discovered.
Ex.: There is no discoverable differences of openion between P.M.&C.M. (ప్రధానమంత్రి మఱియు ముఖ్యమంత్రుల మధ్య తెలుసుకోదగిన అభిప్రాయ భేదములు లేవు).

irreparable : చక్కపెట్టలేని; కుదరని; that cannot to be put right or restored.
Ex. :The motor cycle that met with an accident is irreparable. (ప్రమాదమునకు గుఱియైన ఆ మోటార్‌సైకిల్ చక్కపెట్టలేనిది).

immeasurable:అపరిమితమైన;కొలువలేని;that can not bemeasured
Ex. : Sonia's love towards Rajiv is immeasurable (రాజీవ్‌పట్ల సోనియా ప్రేమ కొలువలేనిది).

incomparable : అసమానమైన; ఉత్తమమైన; not to be compared; without equal.

Ex. : Susmita's beauty is incomparable(సుస్మిత అందము అసమాన మైనది).

unbearable : భరింపగూడని; పడగూడని; సహించలేని; that cannot be borne or tolerated.

Ex. : Pakeeja is unbearable with Brahmanandam's comedy (బ్రహ్మానందం హాస్యమును పాకీజా భరించలేకున్నది).

perdurable : శాశ్వతమైన; నిరంతరమైన; permanent lasting.

Ex. : In 'Prathighatana' Vijayashanthi has given perdurable performance ('ప్రతిఘటన'లో విజయశాంతి శాశ్వతమైన నటనను ప్రదర్శించెను).

miserable : దుఃఖపూరితమైన; నీచమైన; దిక్కుమాలిన: పాడైన; very unhappy; very poor in quantity or quatily.

Ex. : Some of the Indians are leading miserable lives in Gulf Countries (కొందరు భారతీయులు గల్ఫ్ దేశాలలో దుఃఖపూరిత మైన జీవితాలను గడుపుతున్నారు).

favourable : అనుకూలమైన; showing approval; helpfull

Ex. : This climate is not favourable to my health. (ఈ వాతా వరణము నా ఆరోగ్యమునకు అనుకూలముగాలేదు).2) Gangadhar has favourable persons in the secretariat (గంగాధర్ సెక్రెటేరియేట్‌లో అనుకూలురైన వ్యక్తులను కలిగియుండెను).

SET-3 ....sible

sensible : గోచరమైన; తెలివిగల; that can be perceived by the senses; having or showing good judgement; wise; aware of.

Ex. : Soundarya sensible of selecting her roles (తన పాత్రలను ఎన్నుకొనుటలో సౌందర్య తెలివిగలిగినది). 2) The difference between T. V. and Radio is sensible to anybody (టి.వి.కి రేడియోకిమధ్యగల భేదము ఎవరికైనను గోచరమైనదే).

insensible : అగోచరమైన; స్పృహతప్పిన: unconscious as the result of injury, illness; unaware of; without feelings.

Ex. : 1) Raghu is insensible after taking liquor (మధువు సేవిం

చిన పిమ్మట రఘు స్పృహతప్పినట్లగును). 2) He seemed to be insensible of his danger (అతని [కి కలుగబోవు] ప్రమాదము అతనికి తెలియనట్లు కనిపించుచున్నాడు).

invisible : కనిపించని; అదృశ్యమైన; that cannot be seen.

Ex. : Rekha is facing invisible difficulties (రేఖ కనిపించని కష్టాలను ఎదుర్కొనుచున్నది).

feasible:సాధ్యమైన;శక్యమైన;that can be done;managed,believed.

Ex. : I don't think this is feasible(ఇదిసాధ్యమని నేనుఅనుకోను).

responsible : బాధ్యతగల; పూచీవహించు; legally or morally liable for carrying out a duty; being cause of something; able to be trusted.

Ex. : 1) The people of Singapore are responsible citizens (సింగపూర్ ప్రజలు బాధ్యతగల పౌరులు). 2) We need a responsible person for this job (ఈ పనికి పూచీ వహించు వ్యక్తి మనకు కావలెను).

ostensible:పైకి అగుపడే;ప్రత్యక్షమైన;విదితమైన;apparent;professed.

Ex. Sridhar's ostensible aim was to help those under him (తన క్రింది వారికి సహాయము చేయవలె ననెడిది శ్రీధర్ ప్రత్యక్షమైన లక్ష్యము). 2) There is no ostensible reason for dismissing Viswam (విశ్వమ్‌ను తీసివేయుటలో విదితమైన హేతువు ఏమీ లేదు).

defensible : సంరక్షణగల; సమాధానముగల; able to be defended.

Ex. : India is defensible from any aggression (ఏ దాడి నుండి యైనను భారత్ సంరక్షణ గలది).

comprehensible : తెలిసికొనదగిన; గ్రాహ్యమైన.

Ex. : 1) Computer technology is not comprehensible to everybody (కంప్యూటర్ టెక్నాలజీ ప్రతిఒక్కరికీ గ్రాహ్యమగునదికాదు). 2) Oxford English is comprehensible to anybody (అక్స్ఫర్డ్ ఇంగ్లీష్ ఎవరికైనను తెలిసికొనదగినది).

SET : 4 ....ssible

possible : సాధ్యమైన; శక్యమైన;వీలైనంత; that can be done; that can be reasonable

Ex. : 1) Sumalatha always attempts possible deeds (సుమలత

ఎల్లప్పుడు సాధ్యమైన పనులనే చేయును). 2) Lend me money as much as possible(వీలైనంత ఎక్కువ పైకమును నాకుఇమ్ము). 3) He is the only possible person for the position. (ఆ పదవికి అతను ఒక్కడేసాధ్యమైన వాడు).

impossible : అసాధ్యమైన; అశక్యమైన; వల్లకాని; not possible; that can't be endured.

Ex. : 1) It is impossible to sing and drink at the same time. (ఒకే సమయమున పాడుట మఱియు త్రాగుట అసాధ్యము). 2) Don't ask me to do the impossible.(వల్లకానిపనిని చేయమని నన్ను అడుగవద్దు). 3) Kamalhasan has acted some roles which are impossible for others.(ఇతరులకు అశక్యమైన కొన్ని పాత్రలను కమల్‌హాసన్ నటించి యుండెను).

admissible : అంగీకార యోగ్యమైన; that can be allowed or considered.

Ex. : This is an admissible evidence. (ఇది ఒక అంగీకార యోగమైన సాక్ష్యము).

accessible : సులభముగా చేరే; ప్రవేశయోగ్యమైన; సులభమైన; eas to reach; open to the influence of.

Ex. : 1) Sakunthala's brain is more accessible to mathematics. (శకుంతల మెదడు గణితమునకు అధిక ప్రవేశయోగ్యమైనది). 2) Rahim's house is not accessible by car. (కారులో రహీమ్ ఇంటికి సులభముగా చేరలేము).

SET-5 ....sable

advisable : యుక్తమైన; ఆలోచన చేయదగిన; to be advised; wise.

Ex. : 1) It is advisable to send the progress reports of the students to their parents (విద్యార్థుల అభివృద్ధి నివేదికలను వారి తల్లి దండ్రులకు పంపుట యుక్తమైనది). 2) It is an advisable matter (ఇది ఆలోచన చేయదగిన విషయము).

excusable : మన్నించవలసిన;క్షమించదగిన; that may be excused

Ex. : Kalpana used to do excusable mistakes (కల్పన మన్నించ తగిన తప్పులనే చేస్తూ వుండును).

disposable : ఉపయోగానంతరము పారవేయదగిన; వ్యయము చేయ తగిన;మిగులుగానుండే;that may be disposed of after use; avilable

Ex. : 1) Dr. Prathima always uses disposable needles (డా॥ ప్రతిమ ఎల్లప్పుడు ఉపయోగానంతరము పాఱవేయదగిన సూదులనే వాడు తుంది). 2) I. M. F. has lot of disposable funds under its control (ఐ. యం. ఎఫ్. తన ఆధీనములో వ్యయము చేయదగిన విస్తార నిధులను కలిగియున్నది).

supposable : ఊహించతగిన, ఎంచతగిన; that can be supposed.

Ex. : There is no supposable difference between Latha and Lalitha (లత, లలితల మధ్య ఎంచతగిన్ద భేదములేదు).

indispensable : అక్కరైన; అగత్యమైన; necessary; that cannot be done without.

Ex. : 1) This payment towards salaries was indispensable (జీతములకు సంబంధించిన ఈ డబ్బు చెల్లింపు అక్కరైనది). 2) The computers are indispensable all over the world today. (ఈనాడు ప్రపంచ మంతటా కంప్యూటర్‌లు అగత్యమైనవి).

SET-6 ....icable

applicable : వర్తించే; వర్తించదగిన; that can be applied; that is suitable and proper.

Ex. : This rule is applicable to handicaped persons (ఈ నిబంధన వికలాంగులకు వర్తించేది).

in-applicable : వర్తించని; తగని; సరిపడని; not applicable.

Ex. : This method is in-applicable to acids (ఈ పద్ధతి ఆమ్లములకు సరిపడనిది).

practicable : సాధ్యమైన; శక్యమైన: that can be done or used or put into practice.

Ex. : Subhadra gives practicable methods to her students (సుభద్ర తన విద్యార్థులకు సాధ్యమగు పద్ధతులనే [ఇచ్చును] నేర్పును).

communicable : తెలియచేయదగిన; సోకదగిన;that can be communicated or imparted.

Ex. : 1) We may send any news which are to News-agencies communicable tothe Public (ప్రజలకు తెలియ చేయదగిన వార్తలను మనము న్యూస్ ఏజెన్సీస్‌కు పంపవచ్చును). 2) There are special

hospitals in the cities for communicable diseases (సోకదగిన [అంటు]వ్యాధులకు నగరములలో ప్రత్యేక వైద్యశాలలు వున్నవి).

SET-7 ....tible

compatible : అనుకూలమైన; తగిన; సంగతమైన; suited to able to exist together with.

Ex. : 1) Computers are compatible with accuracy and speed (కంప్యూటర్స్ వేగమునకు, నిర్దిష్టతకు అనుకూలమైనవి). 2) Roja drives her car at a speed compatible with safety (రోజా రక్షణతో సంగతమైన వేగముతో కారును నడుపును).

incompatible : అనుకూలపడని; తగని; అసంగతమైన; unable to exist in harmony; opposed in character.

Ex. : Excessive drinking is incompatible with good health (అధికమైన త్రాగుడు మంచి ఆరోగ్యమునకు అనుకూలపడనిది).

perceptible : అగుపడే; తెలిసే; గోచరమైన; that can be perceived.

Ex. : Bhanu never do perceptible mistakes (భాను తెలిసే తప్పులను ఎన్నడూ చేయదు).

imperceptible : అగుపడని; అగోచరమైన; తోచని; that can not be perceived; very slight.

Ex. : The stars in the sky have an imperceptible movement (ఆకాశమండలి నక్షత్రములు అగోచరమైన గమనమును కలిగియున్నవి).

susceptible : మనసున నాటనిచ్చెడు; తేలికగా మనోవికారము పొందెడు; impressionable; easily influenced by feelings.

Ex. : Generally teenaged girls are susceptible of teenaged boys(సాధారణముగా యుక్తవయస్కులైన బాలికలు, యుక్తవయస్కులైన బాలురవలన తేలికగా మనోవికారమును పొందెదరు).

incorruptible : లంచమీయని; లంచముతీసుకొనని; that cannot be corrupted; that cannot be destroyed.

Ex. : The police should be incorruptible (పోలీస్‌వారు లంచము తీసుకొననివారై వుండవలెను).

SET : 8 ....nable

definable : వివరించతగిన; తెలియబడే; నిర్ణయించతగిన; that can be defined.

Ex. : 1) This tree has difinable shape (ఈ చెట్టు వివరించదగిన ఆకారమును కలిగియున్నది). 2) This disease is not definable (ఈ రోగము నిర్ణయించతగినదిగా లేదు).

seasonable : కాలానుగుణమైన; సమయోచితమైన; coming at the right time.

Ex. : Elections are seasonable affairs (ఎన్నికలు కాలాను గుణమైన వ్యవహారములై యున్నవి).

reasonable : యుక్తమైన; తగిన; జ్ఞానముగల; having common-sense; able to make reason.

Ex. : 1) Meena purchased a car at a reasonable price (మీనా యుక్తమైన వెలకు ఒక కారు కొనెను). 2) Dr. Komala takes resonable fees (డాక్టర్ కోమల తగిన ఫీజ్ తీసుకొనును).

pardonable: మన్నించతగిన; క్షమించతగిన; that can be pardoned.

Ex. : Murder is not a pardonable crime (హత్య మన్నించ దగిన నేరము కాదు).

inclinable : ఇచ్ఛగల; మనసుగల; that inclines.

Ex. : Smitha is inclinable to do some particular dances (స్మిత కొన్ని ప్రత్యేకమైన నృత్యములను చేయుటకు ఇచ్ఛగలిగినదై యున్నది).

imaginable : తలంపదగిన; భావించకూడిన; ఆలోచనకు తగినట్టి; can be imagined.

Ex. : Madhuri has imaginable brain (మాధురి ఆలోచనకు తగినట్టి మెదడును కలిగియున్నది).

obtainable : పొందతగిన; దొరకగల; సంపాదించకూడిన; that can be obtained.

Ex. : Silk sarries are obtainable in Venkatagiri (పట్టు చీరలు వెంకటగిరిలో దొరకగలవు).

fashionable : నాగరికమైన; సొగసైన; following the fashion; in keeping with way of living.

Ex. : 1) Rajesh is a fashionable person (రాజేష్ సొగసైనవాడు). 2) Nagma dresses in a fashionable manner (నగ్మా సొగసైన రీతిలో దుస్తులు ధరించును).

unfashionable : నాగరీకము కాని; వికారమైన; మర్యాద కాని; not fashionable.

Ex.: 1) Bhanupriya rejects unfashionable costumes(భానుప్రియ మర్యాద కాని దుస్తులను తిరస్కరించును). 2) Madan always keeps unfashionable company (మదన్ ఎల్లవేళలా వికారమైన సహవాసము చేయును).

maintainable:పోషించదగిన;కాపాడదగిన;that can be maintained

Ex.: 1) Mohanlal keeps with him maintainable vehicles only (మోహన్‌లాల్ పోషించదగిన వాహనములను మాత్రమే తనతో వుంచు కొనును).

proportionable : తగిన; సరియైన; proportional.

Ex. : Srikanth received proportional share from his father's property(శ్రీకాంత్ తనతండ్రి ఆస్తినుండి తగినభాగమును స్వీకరించెను)

exceptionable : ఆక్షేపణీయమైన; కాని; కూడని; objectionable.

Ex. : Chanchala's character is very exceptionable (చంచల స్వభావము ఆక్షేపణీయమైనది).

indefinable:అస్పష్టమైన;వివరించుటకువీలుకాని;that can be defined

Ex. : The shape of cloud is indefinable. (మబ్బు యొక్క ఆకారము వివరించుటకు వీలుకానిది).

SET-9 ....iable

pliable : మెత్తని; వంచతగిన; easily bent; easily shaped.

Ex. : 1) Rubber is pliable (రబ్బర్ వంచదగినదై యున్నది). 2) The minds of children are pliable (పిల్లల మనసులు మెత్తనివి).

pitiable : కరుణించతగిన; దయనీయమైన; exciting pity.

Ex. : Raju is in pitiable circumstances.(రాజు దయనీయమైన పరిస్థితులలో నుండెను).

leviable : వసూలు చేయతగిన; విధించ తగిన; that can be levied.

Ex. : Indian government should reduce the leviable taxes to the minimum (భారతప్రభుత్వము విధించదగిన పన్నులను కనీసమునకు తగ్గించవలెను).

sociable : సహవాసయోగ్యమైన; కలుపుగోలుగా నుండే; fond of the company of others.

Ex. : 1) The parrot is a sociable creature (చిలుక సహవాస యోగ్యమైన జీవి) 2) Geetha is very sociable to her neighbours (గీత తన ఇరుగుపొరుగు వారితో ఎంతో కలుపుగోలుగా నుండును).

deniable: కాదనదగిన;లేదనదగిన;కూడదనదగిన;that can be denied.

Ex : It is not deniable that he is her father (అతడే ఆమె తండ్రి అనుట కాదన తగినది కాదు.)

variable : అస్థిరమైన; మారే; that may be varied;

Ex. : The shapes of the clouds are variable. (మేఘముల ఆకారము అస్థిరమైనది).

invariable, unvariable : మారని; స్థిరమైన; తిరుగులేని; never changing; constant.

Ex. : 1) Swetha has an invariable mind (శ్వేత స్థిర చిత్తమును కలిగియున్నది). 2) Newton's Law is an unvariable one(న్యూటన్ సిద్ధాంతము తిరుగులేనిదై యున్నది).

SET : 10 ... .ible

legible : చదువ శక్యమైన; స్పష్టమైన; that can be read easily.

Ex.: Sirisha's writing is not legible(శిరీషదస్తూరిచదువశక్యంకాదు).

tangible : వాస్తవమైన; స్పష్టమైన; తాకకూడిన; that can be perceived by touch; clear and definite.

Ex. : 1) Salim got a tangible proposal from Dubai (సలీమ్ దుబాయ్ నుండి ఒక స్పష్టమైన ప్రతిపాదనను అందుకొనెను). 2) I see no tangible benefit in this business (ఈ వ్యాపారమందు నాకు వాస్తవమైన లాభము కనబడుట లేదు).

forcible : బలమైన; దృఢమైన; powerful or strong.

Ex. : Lawyer Parvathi convinced the Judge with her forcible arguments (లాయర్ పార్వతి తన బలమైన వాదనలతో న్యాయాధిపతిని మెప్పించెను).

flexible : వంగే; మృదువైన; easily bent without breaking.

Ex. : Gayathri has a flexible mind(గాయత్రి మృదువైన మనసును కలిగియున్నది.)

credible : నమ్మతగిన; that can be believed.

Ex. : Sankar's back ground is a credible one(శంకర్ నేపథ్యము

నమ్మతగినదై యున్నది).2)The story he told was not credible. (అతను చెప్పిన కథ అంతగా నమ్మదగినది కాదు).

indelible : అనివార్యమైన; చెఱపగూడని; మాయని; that cannot be removed

Ex.: Rajiv Gandhi's murder have left an indelible impression on Congress leaders (రాజీవ్‌గాంధి హత్య కాంగ్రెస్ నాయకులపై మాయని ముద్రవేసినది).

horrible : ఘోరమైన, causing horror; dreadful.

Ex. : 1) Some Indians got horrible experiences in Gulf Countries (కొందరు భారతీయులు గల్ఫ్‌దేశాలలో ఘోరమైన అనుభవము లను పొందిరి). 2) Summer days are horrible in Ramagundam (రామగుండంలో వేసవి దినాలు ఘోరమైనవిగా నుండును).

SET : 11 ....able

able : సామర్థ్యముగల; శక్తిగల; having enough strength.

Ex. : 1) Chiranjeevi is able to do any type of dance (చిరంజీవికి ఏ రకమైన నృత్యమైనను చేయగల సామర్థ్యము గలదు). 2) Lavanya is not able to cook non-vegetarian dishes(లావణ్యమాంసాహార వంటకములను చేయుశక్తి గలది కాదు).

equable : స్థిరమైన; సమభావముగల; steady; regular, not changing much.

Ex. : We can see an equable climate in Bangalore (బెంగుళూరులో మనము స్థిరమైన వాతావరణమును చూడగలము).

capable : సామర్థ్యము గల; చాకచక్యముగల; clever enough to;

Ex. : 1) Patel is capable of committing any crime (పటేల్ ఏ నేరమైనను చేయు సామర్థ్యము గలవాడు). 2) Kiran Bedi is quite capable of reforming prisoners (కిరణ్ బేడి ఖైదీలను సంస్కరించుటలో ఎంతో చాకచక్యము గలది).

incapable : సామర్థ్యములేని; చేతకాని; not capable.

Ex. : Seema is incapable of cooking (సీమ వంటచేయుటకు సామర్థ్యము లేనిది).

probable : సంభావ్యమైన; తోచే; కనబడే; likely to happen.

Ex. : Rain is possible but not probable before evening(వర్షము రాగలదు, కానీ-సాయంత్రములోపు వచ్చేటట్లు కనబడుటలేదు)

improbable : అసంభావ్యమైన; నమ్మదగని;not likely to be happen.

Ex. : Ramesh will not interfere in improbable matters (రమేష్ అసంభావ్యమైన విషయములలో జోక్యము చేసికొనడు).

payable : ఇవ్వవలసిన; చెల్లించవలసిన which may be paid.

Ex. : Rupees one Lakh is payable to Krishna by Madhava. (మాధవ లక్షరూపాయలను కృష్ణకు చెల్లించవలసి యుండెను).

noticeable: స్పష్టముగాకన్పించే;గమనార్హమైన; easily noticed, seen.

Ex. : There are noticeable blood stains on Kumar's shirt (కుమార్ షర్ట్‌పై స్పష్టముగా కన్పించే రక్తపు మరకలు గలవు).

revocable : కొట్టివేయదగిన; that can be revoked

Ex. : This is not a revocable order (ఇది కొట్టివేయదగిన ఉత్తరువు కాదు).

breakable : పగుల గల; పగిలే; easily broken; likely to break

Ex. : Manorama won't buy breakable toys for her children (మనోరమ తన బిడ్డలకోసము పగిలే బొమ్మలను కొనదు).

remarkable : అద్భుతమైన; విశేషమైన; worth mentioning; extra-ordinary

Ex. : 1) Nehru family did remarkable service to the nation (నెహ్రూ కుటుంబము జాతికి విశేషమైన సేవల నందించెను). 2) Nelson Mandela has done remarkable sacrifice for the independence of South Africa (దక్షిణ ఆఫ్రికా స్వాతంత్ర్యము కొఱకు నెల్సన్ మండేలా అద్భుతమైన త్యాగము చేసెను).

observable : చూడదగిన; అగుపడే; that can be seen or noticed.

Ex. : The stars are not observable in day time (నక్షత్రములు పగటి వేళ అగుపడేవి కావు).

improvable : అభివృద్ధి కాగల; బాగుపడే; that can be improved.

Ex. : Knowledge of English is improvable by doing exercises (అభ్యాసములు చేయుటచేత ఇంగ్లీష్‌భాష అభివృద్ధి కాగలదు).

soluble : కరగెడు; that can be dissolved; that can be solved.

Ex. : Salt is easily soluble in water (ఉప్పు నీటిలో సులభముగా

కరగును). 2) Sugar is soluble in milk or water (చక్కెర పాలలో గాని లేక నీటిలోగాని కరగును)

agreeable: సమ్మతమైన;అమోదయోగ్యమైన;pleasant;ready to agree
Ex. : Amitab Bachan is most agreeable hero for all (అమితాబ్ బచన్ అందరికీ సమ్మతమైన హీరో).

indescribable : చెప్పనలవికాని; వర్ణింపలేని
Ex. : Salman Rushdie has suffered indescribable agony by writing 'Satanic Verses' ('సాటానిక్ వెర్సెస్' వ్రాయటము ద్వారా సాల్మన్ రష్డీ చెప్పనలవికాని బాధల ననుభవించెను).

SET : 12 ………… gant (….gent)

elegant : సొంపైన; సొగసైన; having or showing stylishness.
Ex. : Mohini looks elegant today (మోహిని ఈరోజు సొగసైనదిగా కనబడుచున్నది).

arrogant:గర్వముగల;పొగరుపట్టిన; extremely proud; showing too much pride in oneself and too little consideration for others.
Ex. : Gowthami is a clever girl but an arrogant (గౌతమి తెలివి గల పిల్ల కాని గర్వము గలది).

deligent : శ్రద్ధగల; కష్టపడే; showing care and effort; hard working;
Ex. : 1) Kaveri is a deligent student (కావేరి శ్రద్ధగల విద్యార్థిని) 2) Ranganna is a deligent farmer (రంగన్న కష్టపడే రైతు).

negligent : అజాగ్రత్తయైన: శ్రద్ధలేని; taking too little care;guilty of neglect
Ex. : Raju is negligent of his duties (రాజు తన విధులపట్ల శ్రద్ధ లేని వాడు).

intelligent : తెలివిగల; త్వరగా అర్థము చేసుకొనే; clever and quick at under standing
Ex. : Padmaja is so intelligent (పద్మజ చాలా తెలివి గలది).

exigent : అక్కరైన, అగత్యమైన; urgent; pressing;
Ex. : In exigent circumstances, he always plays his part well. (అక్కరైన పరిస్థితులలో అతడు ఎల్లప్పుడు తన పాత్రను బాగా నిర్వ హిస్తాడు).

emergent : అక్కరైన; అత్యవసరమైన; being in the process of emerging or developing.

Ex. : The emergent requirements for the flood victims are airdropped by the Government (వరద బాధితులకు అత్యవసరమైన వానిని ప్రభుత్వమువారు హెలికాప్టర్‌లో నుండి క్రిందకు జారవిడిచిరి).

SET : 13 : ....stant

constant : నిరంతరమైన; స్థిరమైన; నిత్యమైన; never stopping; unchanging.

Ex. : 1) Mechines should be on constant use (యంత్రములు నిరంతరమైన వాడుకలో వుండవలెను).2) It must be kept at a constant temperature. (ఒక స్థిరమైన ఉష్ణోగ్రత వద్ద దానిని ఉంచవలెను).

instant : తక్షణమైన; అతి ముఖ్యమైన; immediate.

Ex. : 1) Any one disobeying these rules will be on instant dismissal . ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారు ఎవరైనా తక్షణమైన ఉద్వాసన పొలగుదురు).2) He must make instant payment(అతడు తక్షణ చెల్లింపు చేయవలెను).

distant : దూరమైన; far away; not close.

Ex. : 1) Swapna is always at a distant place to her parents (స్వప్న ఎల్లప్పుడూ తన కన్నవారికి దూరమైన ప్రదేశాలలో వుంటుంది). 2) Padmini is a distant relation to parvathi (పద్మిని పార్వతికి దూరపు బంధువు).

inconstant : నిలకడలేని: చపలమైన; changeable in feelings, purpose, intentions, not steady.

Ex. ; Haritha has inconstant behaviour (హారిత నిలకడలేని ప్రవర్తనను కలిగియున్నది).

SET : 14 ....tent

potent : శక్తిగల; ప్రబలమైన; powerful; strong;

Ex. : 1) Dr. Babu prescribed some potent medicines (డా॥ బాబుగారు కొన్ని శక్తిగల మందులను వ్రాసియిచ్చిరి) 2) Sadhana has shown potent reasons for her failure (సాధన తన ఓటమికి ప్రబలమైన కారణములను చూపెను).

impotent: అశక్తమైన;మొగతనములేని; lacking sufficient strength; unable to act.

Ex. : He is an impotent man (అతను మొగతనము లేని వాడు).

omnipotent : సర్వశక్తిగల; having infinite power.

Ex. : God alone is omnipotent (దేవుడు ఒక్కడే సర్వశక్తి సంపన్నుడు).

competent : అర్హమైన;తగిన;having ability,power, authority etc;

Ex. : 1) Sheeba is not competent to participate in running race (పరుగు పందెములో పాల్గొనుటకు షీబా అర్హమైనది కాదు). 2) Sairam has competent knowledge in French (సాయిరామ్‌కు ఫ్రెంచ్‌లో తగిన భాషా జ్ఞానము కలదు).

incompetent : అనర్హమైన; తగని; not qualified; not able;

Ex. : 1) Sudhakar is incompetant to do timber business (కలప వ్యాపారము చేయుటకుసుధాకర్ తగినవాడుకాదు). 2) Mamatha is incompetent for mother role (తల్లి పాత్రకుమమతఅనర్హమైనది).

consistent : ఏకరీతిగా నుండే: పొందికగా వుండే; conforming to a regular pattern or style; regular.

Ex. : 1) The bank balance is not consistent with the account (బ్యాంక్ నిల్వ లెక్కతో పొందికగా వుండలేదు). 2) The minister's speeches are consistent at any meeting (ఏ సభలో నైననుమంత్రి గారి ప్రసంగములు ఏకరీతిగా నుండును).

existent : వుండే; వర్తమాన; in the existing.

Ex. : Mahesh followed the existent rules (మహేష్ అమలులో వుండే నిబంధనలనే పాటించెను).

pre-existent : ముందుగానే యుండిన; పూర్వముండిన; existing in a former life or previously.

Ex. : This rule is pre-existent but not new.(ఈ నిబంధన పూర్వ ముండినది కాని క్రొత్తది కాదు).

inadvertent : అజాగ్రత్తయైన; ఏమరిపాటైన; పరాకైన; not paying or showing proper attention; done thoughtlessly or not on purpose.

Ex. : Pankajam has done an inadvertent mistake (పంకజం పరాకైన తప్పిదమును చేసి యుండెను).

SET : 15 ....quent

frequent : పదే పదే; తఱచుగా సంభవించెడు; often happening; numerous;

Ex. : 1) Madhavi makes frequent trips to Singapore (మాధవి పదే పదే సింగపూర్ ప్రయాణాలు చేస్తుంది). 2) Santhosh is one of the frequent visitors of central jail (సెంట్రల్ జైల్‌ను తఱచుగా సందర్శించు వారిలో సంతోష్ ఒకడు).

eloquent : వక్తయైన; వాక్చాతుర్యము గల; having or showing eloquence.

Ex. : Mr. Sohanlal is an eloquent person మిస్టర్ సోహన్‌లాల్ వాక్చాతుర్యము గల వ్యక్తి).

consequent: సంభవించే;పరిణమించే; following as a consequence;

Ex : 1) Love marriages are good, but consequent problems should be solved cleverly (ప్రేమవివాహాలు మంచివే కానీ సంభవించే సమస్యలను తెలివిగా పరిష్కరించుకోవలసి వుంటుంది). 2) There is the rise in prises consequent upon the failure of crops (ధరల లోని పెరుగుదల పంటల నష్టముచేత పరిణమించేదే).

subsequent : ఆటుపిమ్మటి; దరిమిలా; next, later; following.

Ex. : 1) Narendra's misbehaviour towards Neeraja and his subsequent dismissal are most unfortunate (నీరజపట్ల నరేంద్ర దుష్ప్రవర్తన అటుపిమ్మట అతని ఉద్వాసన మిక్కిలి దురదృష్టకరము). 2) Sudheer married Sneha againt his parents will but he did not care about subsequent problems (సుధీర్ తల్లిదండ్రుల ఇష్టమునకు వ్యతిరేకముగా స్నేహను పెండ్లాడెను దరిమిలా సమస్యలను గురించి అతడు పట్టించుకోలేదు).

SET : 16 ... .nent

contnent : ఇంద్రియ నిగ్రహము గల; self-controlled; having control of one's feelings and desires.

Ex. : Radha talks too much with men but she is continent (రాధ పురుషులతో అతిగామాట్లాడునుకానీ ఆమె ఇంద్రియనిగ్రహముగలది)

incontinent : కామాతురము గల; wanting in self-control or self restraint.

Ex. : Rakesh is an in-continent person (రాకేష్ మాకాతురము గల వ్యక్తి)

eminent : ఉన్నతుడైన; ఘనమైన; distinguished; famous;

Ex. : Ram Jethmalani is an eminent lawyer రామ్‌జెత్మలానీ ఘనమైన న్యాయవాది).

component : అంశీభూతమైన; భాగమైన; helping to form.

Ex. : Coal is a component part in gun powder (గన్‌పౌడర్‌లో బొగ్గు ఒక అంశీభూతమైయున్నది.)

prominent : ఉన్నతమైన; ఎత్తైన; standing out; easily seen; distinguished; important;

Ex. : India occupies a prominent place in world politics ఇండియా ప్రపంచ రాజకీయాలలో ఒక ఉన్నతమైన స్థానమును ఆక్రమించినది)

predominent ; ప్రబలమైన; ప్రధానమైన; having more power or influence than others; conspicuous; superior as in strenth-influence.

Ex. : 1) The predominant colour was blue in this sarry (ఈ చీరలో ప్రధానమైన రంగు నీలము) 2)It is a predominent demand (అది ఒక ప్రబలమైన కోరిక)

SET :17 ....lent

benevolent : ధర్మగుణముగల; ఉపకారియైన; having a disposition to do good.

Ex. : Rekha has a benevolent mind (రేఖ ధర్మగుణము గల మనసును కలిగియుండెను).

epuivalent : సమానమైన; తుల్యమైన; epual in valne, amount, meaning;

Ex. : Matriculation is equivalent to S.S C. (మెట్రిక్యులేషన్ S.S.C. తో సమానమైనది).

fraudulent: వంచనయైన;మోసపూరితమైన;actingwithfraud;deceitful

Ex. : He did this with fraudulent intention (అతడు మోసపూరిత మైన తలంపులతో ఈ పనిని చేసెను).

prevalent : ప్రబలమైన; విస్తారమైన; common; wide spread.

Ex. : Aids is prevalent in African countries (ఆఫ్రికన్ దేశాలలో ఎయిడ్స్ ప్రబలమైనదిగా నున్నది).

somnolent : నిద్ర మత్తైన; sleepy; drowsy; inclined to sleep.

Ex. : Sudha always seems to have a somnolent expression on her face(సుధముఖముపై ఎల్లప్పుడూ నిద్రమత్తు కనబడుచుండును)

insolent : అహంకార పూరితమైన; in sulting or offensive

Ex. : Gautham hurt his wife with insolent remarks (అహంకార పూరితమైన వ్యాఖ్యలతో గౌతమ్ తన భార్యను నొప్పించెను).

SET-18 ....dent

prudent : ఆలోచనా పూర్వకమైన; వివేకము గల; careful: acting only after careful thought or planning.

Ex : It is not prudent to do so (అలా చేయుట వివేకము కాదు).

provident : ముందు జాగ్రత్త గల: ముందాలోచన గల; రాబోవు అవసరాలకు తగినట్లుగా; prudent; careful in providing for future needs or events.

Ex. : 1) The money deposited for future needs is called provident fund (భవిష్యత్ అవసరాల కోసము దాచుకొన్న ధనమును ప్రావిడెంట్ నిధి అంటారు). 2)who is called the provident fellow? ముందు జాగ్రత్త గల వ్యక్తి అని ఎవరిని అంటాము?

confident : నమ్మకము గల; నిశ్చయము గల; feeling or showing confidence; certain.

Ex. : Archana is confident of getting an award (అవార్డ్ పొందటములో అర్చన నమ్మకము గలదై యున్నది).

precedent : ముందు జరిగిన; past action; earlier happening; decision etc.

Ex. : Is there any precedent for what you want me to do? (నీవు నన్ను చేయమనునది [అలా] ముందు జరిగినది ఏమైనా ఉందా?).

independent:స్వతంత్రమైన; not dependent on; not relying on others.

Ex : Radhika is independent (రాధిక స్వతంత్రురాలు).

antecedent : ముందుదైన; ముందు జరిగిన; going before; prior; preceding

Ex. : 1) It was an event antecedent to his election. (అతని ఎన్నికకు ముందు జరిగినది ఈ సంఘటన) 2) what was the antecedent cause of his down fall? (అతని పతనానికి గల పూర్వ కారణము ఏమై ఉన్నది?).

SET-19 ....rent

apparent : కనబడే; స్పష్టమైన; easy to see; evident

Ex. : It is quite apparent to all of us that you have not done your work properly (నీవు నీ పనిని సక్రమముగా చేయలేదని మా కందరికి స్పష్టముగా కనపడుచున్నది.)

unapparent : కనబడని; స్పష్టముకాని; not easy to see

Ex. : There is an unapparent difference between Mamatha and Kavitha (మమత, కవితల మధ్య కనబడని భేదమొకటున్నది).

deterrent : నిరోధక; నిరుత్సాహ పఱచే; నివారకమైన; some thing that deters.

Ex. : Lack of funds was the deterrent for the slow progress of this project (ఈ పథకము నెమ్మదిగా కొనసాగుటకు నిధుల కొఱత నిరోధకమైనది).

inherent : అనివార్యమైన, సహజమైన; existing as a natural and permanent part or quality of.

Ex. : 1) Inspite of reverses Charlie Chaplin retained his inherant sense of humor (పరిస్థితులు తారుమారైనను చార్లీచాప్లిన్ సహజ సరస గుణమును వదిలిపెట్టలేదు). 2) Lot of inherent and attributive properties are with him (బోలెడు సహజ గుణములు మరియు ఆరోపిత గుణములు అతనిలో కలవు).

current : చెల్లే; చెలామణి అయ్యే; in common or general use; generally accepted; of the current time.

Ex. : This is the true meaning of the word but the current meaning is different (ఈ మాటకు వాస్తవమైన అర్థము ఇదేకాని లోక రూఢియైన (చెలామణి అయ్యే) అర్థము వేరే వున్నది).

conurrent : సమ్మతిగావుండే;అనుకూలమైన; అనుగుణమైన; ఏకోన్ముఖమైన; concurrening; co-operating; existing together

Ex : The D I.G and Commissioner of police have given Concurrent testimonies in this case (ఈ కేస్‌లో డి.ఐ జి. మరియు పోలీస్ కమీషనర్ ఏకోన్ముఖమైన సాక్ష్యములను ఇచ్చిరి).

different: వ్యత్యాసమైన; భేదమైన; వివిధ; ఇతరమైన; not the same; separate; distinct

Ex. : 1) Zeenath has visited different countries in Asia(ఆసియా లోని వివిధ దేశములను జీనత్ దర్శించియుండెను) 2) Indraja is different in behaviour with her sister Sindhuja (ఇంద్రజ ప్రవర్తన అమె సోదరి సింధుజతో వ్యత్యాసమైనది)

indifferent : మధ్యస్థమైన; సమభావముగా నుండే; having no interest in; neither for nor against.

Ex. : Manorama is indifferent in failures and successes (మనోరమ గెలుపు ఓటములలో సమభావముగా నుండును).

SET-20 ....cent

recent : క్రొత్తదైన; నవీనమైన ఇటీవలి; not long before; happening not long ago.

Ex. : 1) Ours is a recent acquaintence(మనది క్రొత్త పరిచయము) 2) Things have changed in recent weeks. (ఇటీవలి వారములలో విషయములు మార్పుచెందినవి).

decent : యుక్తమైన; నాజూకైన; నవీనమైన; right; suitable;modest;

Ex. : 1) Renuka is a decent girl (రేణుక యుక్తమైన బాలిక). 2) Chandrika is famous with her decent looks (చంద్రిక తన నాజూకైన చూపులతో ప్రసిద్ధినందినది).

indecent : సిగ్గుమాలిన; అనుచితమైన; అమర్యాద కరమైన; obscene; improper;

Ex. : Kowshik is an indecent fellow (కౌసిక్ సిగ్గుమాలినవాడు).

innocent : నిర్దోషియైన; తప్పులేని; అమాయకమైన; సాధువైన; not guilty; harmless;

Ex. : 1) Meena is an innocent girl మీనా అమాయకమైన బాలిక).

2) They accused him, but he is innocent (వారు అతనిపై నేరము మోపిరి, కాని అతడు నిర్దోషి)

obsolescent : గతించిపోయిన; వాడుకలోలేని; going out of use; becoming out of date.

Ex : Gangabai used to wear obsolescent dresses (గంగాబాయ్ వాడుకలోని తరహా దుస్తులనే ధరించుచుండును)

SET : 21 ....ient

ancient : పురాతనమైన; ప్రాచీనమైన; relating to times; long ago; very old.

Ex. : Amaravathi is famous for accient sculpture (అమరావతి ప్రాచీన శిల్పకళకు ప్రసిద్ధి గలది).

deficient : తక్కువగావుండే; లోపమైన; not having enough of;

Ex. : Ravi is a mentally deficient person. (రవి బుద్ధిలోపమున్న మనిషి).

salient : ముఖ్యమైన; ప్రబలమైన; outstanding; prominent; easily noticed;

Ex. : There is salient beauty in Jayaprada's eyes (జయప్రద కనులలో ప్రబలమైన సౌందర్యమున్నది).

patient : ఓర్పుగల; సహనముగల: తాళగల; సహించే; having or showing patience.

Ex. : Subhadra is a patient house wife (సుభద్ర ఓర్పుగల గృహిణి)

impatient : ఆతురపడే; తాళలేని; సహనములేని; not patient

Ex. : 1) Due to impatient behaviour Suresh lost his job (సహనములేని ప్రవర్తనతో సురేష్ తన ఉద్యోగమును పోగొట్టుకొనెను).

2) After waiting so many hours for her lover Indira became impatient (గంటల తరబడి ప్రియుని కొఱకు వేచియుండుటతో ఇందిర తాళలేనిదైనది).

convenient : అనువైన; అనుకూలమైన; వసతిగావుండే; suitable; handy; easy to get to or at.

Ex.: To go to Delhi, the train is more convenient than the bus (ఢిల్లీ ప్రయాణమునకు బస్‌కంటె ట్రెయిన్ వసతిగా నుండును).

inconvenient : అసందర్భమైన; ఇబ్బందికరమైన; సరిపడని; తొందరైన; causing discomfort or annoyance.

Ex. : 1) Nagu has come at an inconvenient time (నాగు సరిపడని సమయమున వచ్చినాడు). 2) Nagma stunned Nagarjun with her inconvinent looks (ఇబ్బందికరమైన చూపులతో నగ్మానాగార్జున్‌కు దిగ్భ్రమ కలిగించెను).

expedient : ఆవశ్యకమైన; యుక్తమైన; likely to helpful for a purpose; Advisable;advantageous though contrary to principle

Ex. : 1) The Indian Government is searching for an expedient solution to the Kashmir problem (కాశ్మీర్ సమస్యను పరిష్కరించుటకు భారత ప్రభుత్వము ఆవశ్యకమైన పరిష్కార మార్గమును వెదకుచున్నది). 2) Do what you think expedient (నీకు ఏది యుక్తమని తోస్తే- అదే చేయుము).

inexpedient : అయుక్తమైన; తగని; not suitable; not expedient;

Ex. : I thought this is inexpedient (ఇది అయుక్తమైనదని నేను అనుకొంటిని).

magnificent : దివ్యమైన; ఘనమైన; great; splendid

Ex. : Sobhana gave a magnificent dance performance (శోభన ఒక దివ్యమైన నృత్య ప్రదర్శన గావించెను).

proficient : పాండిత్యముగల; ప్రవేశముగల; skilled; expert.

Ex. : Manjula is proficient in Tamil (మంజుల తమిళ భాషలో పాండిత్యము గలది).

omniscient : సర్వజ్ఞుడైన; అన్నీతెలిసిన; having infinite knowledge; knowing all things.

Ex. : Some students respect their teachers as omniscient beings (కొందరు విద్యార్థులు తమ గురువులను సర్వజ్ఞులుగా గౌరవింతురు).

SET-22 .... tty

witty:చమత్కారమైన;చాతుర్యమైన;full ofhumor;clever and amuring

Ex. : Brahmanandam is so popular with his witty dailouges (బ్రహ్మానందం తన చమత్కారమైనసంభాషణలతో బాగాప్రసిద్ధుడయ్యెను).

petty : చిన్న; కొద్దిపాటి; స్వల్పమైన; small; unimporant:

Ex. : 1) Petty thefts are so common in buses (బస్‌లలో చిల్లర [చిన్న] దొంగతనములు సర్వసాధారణము) 2) Sagar looks after petty cash register in this office (సాగర్ ఈ ఆఫీస్‌లో చిల్లర ఖర్చుల రిజిస్టర్‌ను చూచుకొనును).

pretty : సొంపైన; చక్కని; pleasing and attractive; fine or good; considerable in amount.

Ex. : 1) Roja is so pretty in this hair-style(ఈ కేశాలంకరణలో రోజా ఎంతో చక్కనిదిగా నున్నది). 2) Ramyakrishna wears pretty costumes in song and dance sequences (రమ్యకృష్ణ నృత్యగీత సన్నివేశాలలో సొంపైన దుస్తులు ధరించును).

chatty : ముచ్చటలాడెడు; సరసముగా మాట్లాడే; fond of chatting; having a friendly style.

Ex. : Vani is chatty enough to make her friends happy (వాణి తన ఫ్రెండ్స్‌కు సంతోషము కలిగించేంతగా ముచ్చటలాడును).

SET-23 ....tory

mandatory : ఆదేశకమైన; ప్రవర్తకమైన; pertaining to an order or command.

Ex. : It was mandatory that schools be closed during the epidemic (అంటు వ్యాధులు సోకే సమయమున స్కూల్స్ మూయవలెనని ఆదేశకమైనది).

obligatory : విధిగావుండే; కర్తవ్యమైన; that is required by law, rule or custom.

Ex. : It is obligatory on theatre owners to provide exhaust fans in the theatres(గాలిని బయటకు పంపే ఫ్యాన్స్‌నుసినిమాహాల్‌లో సమకూర్చుట ఆయా థియేటర్ యజమానుల విధియైయున్నది).

indicatory : తెలియచేసే; సూచింపచేసే; చూపే; stating a fact or asking of facts.

Ex. : Is a broad forehead indicatory of great mental power? (విశాలమైన నుదురు గొప్ప మేధాశక్తిని సూచింప చేసేనా?)

preparatory : సిద్ధపఱచే; తయారుచేసే; introductory; needed for preparing.

Ex. : These are preparatory measures to save money of Govt. (ప్రభుత్వ ధనమును ఆదా చేయుటకు ఇవి సిద్ధపఱచే చర్యలు).

satisfactory : తృప్తికరమైనన; తగిన; ఒప్పిదమైన; proper; sufficient; good enough for a purpose; giving satisfaction.

Ex. : 1) Amani's character and conduct are satisfactory (అమని వ్యక్తిత్వము మరియు నడత తృప్తికరమైనవిగా నున్నవి). 2) Anand made satisfactory progress in reading (చదవడములో ఆనంద్ తగిన అభిన ని సాధించినాడు).

transitory : అస్థిం న; అశాశ్వతమైన;నిలకడలేని;speedily vanishing; only for a short t me; not enduring.

Ex. : 1) Man's stay on earth is transitory (నేలపై మనిషియొక్క ఉనికి అస్థిరమైనది). 2) Every thing on earth is transitory and imperfect (ఇహమందు ప్రతిదీ అశాశ్వతము మఱియు అసంపూర్ణము).

explanatory : వివరము తెలిపే; అర్థమును తెలియచేసే; intended to explain

Ex. : 1) These are explanatory notes in this book (ఈ పుస్తకములో ఇవి వివరము తేలిపే పార్శ్యాంశములు). 2) The Chief Minister has received an explantory letter from the Home Minister ముఖ్యమంత్రిగారు హోమ్ మినిస్టర్ గారి నుండి వివరము తెలిపే ఒక లేఖను అందుకొనిరి).

training in Karate (కావేరి కరాటేలో క్రమమైన శిక్షణను స్వీకరించు చున్నది).

singular : అద్వితీయమైన; ఏకసంఖ్యను తెలుపునది; remarkable.

Ex. : With her singular beauty Iswarya Roy is selected as Miss World (ఐశ్వర్యారాయ్ తన అద్వితీయమైన సౌందర్యముతో మిస్ వరల్డ్‌గా ఎన్నికైనది).

sexangular: ఆరుమూలలు గల; షట్కోణముగల; having six angles

Ex. : Subhashini has seen a sexangular star (సుభాషిణి ఆరుకోణములు గల నక్షత్రమును చూచియున్నది).

similar : వంటి; ఒకే విధమైన; like; of the same sort;

Ex. : 1) Rekha and Rani have similar jobs (రేఖ మరియు రాణి ఒకే విధమైన ఉద్యోగములను కలిగియుండిరి). 2) The faces of Sri devi and Divyabharathi are similar (శ్రీదేవి మరియు దివ్యభారతి ముఖములు ఒకే రకముగా నుండును).

popular : సాధారణమైన; సర్వజన సమ్మతమైన; of or for people.

Ex. : 1) Smt. Indira Gandhi was a popular leader (శ్రీమతి ఇందిరాగాంధి సర్వజన సమ్మతమైన నాయకురాలు). 2) Chiranjeevi is so popular among children(పిల్లలలో చిరంజీవి సర్వజనసమ్మతుడు).

dissimilar : సమానముగా ఉండని; సమానముకాని; not the same; not similar.

Ex : These two flowers are quite dissimilar. (ఈ రెండు పువ్వులు ఏ మాత్రము సమానము కానివి).

SET : 52 ....ternal

eternal : నిత్యమైన; శాశ్వతమైన; lasting forever; too frequent.

Ex.: 1) The Chief Minister is vexed with the eternal complaints of his cabinet members (తన మంత్రి వర్గ సభ్యుల నిత్య ఫిర్యాదులతో ముఖ్యమంత్రి విసుగెత్తి పోయెను). 2) Usha Rani is leading her life with eternal happiness (ఉషారాణి నిత్య సంతోషముతో తన జీవితమును గడపు చున్నది).

external : బయటి; బాహ్యమైన; situated on the outside.

Ex. : This medicine is for external use only (ఈ మందు బయటి ఉపయోగము కోసమే)!

internal లోని; లోపలి; of the inside; in the inside.

Ex : Priya suffered internal injuries in an accident (ప్రియ ప్రమాదములో తగిలిన లోపలి గాయములతో బాధ పడెను).

maternal : మాతృ సంబంధమైన; relating to mother or like a mother.

Ex.: 1) The Maternal love is great in the world. (ఈ ప్రపంచ ములో మాతృ ప్రేమ గొప్పది). 2) Mary's maternal grand-father has died. (మేరీ యొక్క మాతృ సంబంధమైన తాత చనిపోయారు).

SET : 53 .... tional

notional : అవాస్తవమైన; లేనిపోని; అనిశ్చయమైన; not based on experiment; speculative.

Ex. : One notional increment was granted to Krishnakanth on account of higher qualifications (అధిక అర్హతలు ఉండుటవలన కృష్ణకాంత్‌కు ఒక అవాస్తవమైన ఇంక్రిమెంట్ ఇవ్వబడినది).

rational : వివేకము గల; able to think; sensible; reasonable.

Ex. : Rational thinking is better for any body (ఎవరికైనను వివేకము గల యోచన మేలు చేస్తుంది).

optional : ఇష్టప్రకారమైన; ఐచ్ఛికమైన; not compulsory; matter of choice.

Ex. : Suvarna has taken Sanskrit as on optional subject (సువర్ణ సంస్కృతమును ఐచ్ఛిక విషయముగా స్వీకరించెను).

additional : అధికమైన; ఎక్కువైన; అదనపు; extra; added.

Ex. : Anasuya is doing additional duty every day (అనసూయ ప్రతిరోజూ అదనపు బాధ్యతను నిర్వహిస్తుంది).

exceptional : అసాధారణమైన; అపూర్వమైన; unusual; remarkable.

Ex. : 1) Kapildev has exceptional ability (కపిల్‌దేవ్ అసాధారణ సామర్థ్యమును కలిగియుండెను). 2) Suman is a person of exceptional talents (సుమన్ ప్రజ్ఞా పాటవాలు గల అపూర్వ వ్యక్తి).

intentional : కావలెనని చేసిన; మనః పూర్వకమైన; intended; done on purpose.

Ex. : Fathima killed her husband but it is not intentional (ఫాతిమా తన భర్తను చంపినది కాని.... అది కావాలని చేసింది కాదు).

proportional తగిన; తగు నిష్పత్తిలో నున్న; in proper proportion.
Ex : Nagma's body is proportional (నగ్మా దేహము తగినట్లుగా వున్నది).

SET : 54 .... ormal

formal : సాంప్రదాయకమైన; అనవాయితీ; లాంఛన ప్రాయమైన; in accordance with rules, customs and conventions.
Ex. : 1) The formal talks are over regarding Leela's marriage (లీల పెళ్ళికి సంబంధించిన అనవాయితీ మాటలు పూర్తిఐనాయి) 2) This bond is not executed in a formal manner (ఈ పత్రము సాంప్రదాయకమైన పద్ధతిలో వ్రాయబడలేదు.)

informal : సాంప్రదాయకముగాని; లాంఛనప్రాయముగాని; ఇష్టాగోష్ఠి; not formal; irregular.
Ex. : The Prime Ministers of India and Pakistan will meet for informal discussions to day (ఈ రోజున ఇండియా మరియు పాకిస్తాన్ ప్రధానమంత్రులు ఇష్టాగోష్ఠి చర్చలు జరుపబోతున్నారు).

normal : మామూలు; సాధారణమైన; యథాప్రకారమైన; usual; without any special characteristics or circumstances.
Ex. : Yamuna's behaviour is normal to-day (యమున ప్రవర్తన ఈ రోజున మామూలుగా వున్నది).

abnormal : అస్వాభావికమైన; మామూలుకాని; different from what is normal; not normal.
Ex. : Padma's behaviour is abnormal for a child of her age. (పద్మ ప్రవర్తన ఆ వయసు బిడ్డకు అస్వాభావికముగా నున్నది).

SET : 55 ....nal

penal : దండనార్హమైన; connected with punishment.
Ex. : Veerappan made many penal offences(వీరప్పన్ దండనార్హమైన చాలా నేరములను చేసెను).

original: మొదటి; అదిమ; మౌలిక; మూలభూతమైన; first and earliest; fresh or not thought of before.
Ex. : 1) Renu returned to her original shape after sickness (రేణు అస్వస్థతకు పిమ్మట తిరిగి మొదటి రూపమునకు వచ్చెను). 2) Sanskrit is an original language (సంస్కృతము మౌలిక భాష).

nominal ; నామమాత్రమైన; in name only; not in reality; very small.

Ex. : 1) while he was Chief Minister N.T.R. has taken only nominal pay (N.T.R. ముఖ్యమంత్రిగా వున్నపుడు నామమాత్రపు జీతమును మాత్రమే తీసికొనెను). 2) The difference between matriculation and S.S.C. is **nominal** (మెట్రిక్, S.S.C.ల మధ్య వ్యత్యాసము నామమాత్రమైనది).

signal : గుర్తుంచుకోతగిన; ప్రసిద్ధమైన; విశిష్టమైన;noticeable;striking.

Ex. : Sridhar used to tell signal events (శ్రీధర్ గుర్తుంచుకోదగిన సంఘటనలనే చెప్పుచుండును).

personal : స్వకీయమైన; వ్యక్తిగతమైన; individual; private; of a particular person.

Ex.: 1) Pavani has gone to Paris with some personal problems (పావని కొన్ని వ్యక్తిగత సమస్యలతో పారిస్ వెళ్ళియున్నది). 2) Jayalalitha used to keep personal guards with her (జయలలిత తనతో పాటు వ్యక్తిగత సంరక్షకులను వుంచుకొంటూ వుండును).

SET : 56 ....ral

oral : నోట చెప్పిన; నోటి; వ్రాత మూలము కాని; of the mouth; spoken; not written.

Ex. : Radha and Ramani made an oral agreement between them (రాధ మరియు రమణి వారి మధ్య ఒక నోటి ఒడంబడిక చేసికొనిరి).

moral : నీతిగల; నీతి విషయమైన; మంచి; ethical; concerning principles of right or wrong; good and virtuous.

Ex : Lal Bahadur Sastri resigned as Railway Minister by taking moral responsibility to an accident (లాల్ బహదూర్ శాస్త్రి ఒక ప్రమాదమునకు నైతిక బాధ్యతను స్వీకరించి తన రైల్వే మంత్రి పదవికి రాజీనామా చేసెను).

immoral: దుర్నీతిగల; పోకిరియైన; ధర్మముతప్పిన; vicious; contrary to morality; wicked; sinful; depraved.

Ex. : Giri is dismissed from his job for immoral conduct. (గిరి తన దుర్నీతిగల ప్రవర్తనతో ఉద్యోగము నుండి తొలగింపబడినాడు).

several: అనేక; కొన్ని; కొందఱు; వేర్వేఱు; పలు: various; different; some but not many.

Ex.: 1) Suphala attended several interviews but could not get a job (సుఫల అనేక ఇంటర్వ్యూలకు హాజరైనది కాని ఉద్యోగము పొందలేక పోయెను). 2) Madan tried several ways to marry Mohini (మోహినిని పెండ్లాడుటకు మదన్ పలు మార్గములుగా ప్రయత్నించెను).

liberal : ఔదార్యము గల; ధారాళమైన; దాతృత్వము గల; generous; giving freely; bountiful; noble.

Ex : Ramakanth is liberal in giving donations (విరాళముల నొసంగుటలో రమాకాంత్ ఔదార్యము గలవాడు).

literal : మాటకు మాట సరిగానున్న; following the letter or exact word.

Ex. : Ramoji Rao always talks with leteral sense (రామోజీరావు ఎల్లప్పుడూ మాటకు మాట సరిగా వుండేలా మాట్లాడును).

natural : సహజమైన; స్వాభావికమైన; సృష్టిని అనుసరించిన; నైజమైన; సరళమైన; ప్రకృతి సిద్ధమైన; స్వతస్సిద్ధమైన; according to nature; natal; normal; characteristic.

Ex. : 1) Dr. Bharathi used natural methods in a delivery case (ఒక ప్రసవ కేస్‌లో డా॥ భారతి ప్రకృతి సిద్ధమైన పద్ధతుల నుపయోగించెను). 2) Those who got natural death are so fortunate (సహజ మరణమును పొందిన వారు ఎంతో అదృష్టవంతులు).

integral : పూర్ణమైన; అభిన్నమైన; whole; entire; necessary for completeness.

Ex. : Kashmir is an integral part of India (కాశ్మీర్ ఇండియాలోని ఒక అభిన్నభాగమై యున్నది).

general : సామాన్యమైన; సాధారణమైన; common; covering a large number of cases.

Ex. : In India general elections will be held for every five years (ఇండియాలో ప్రతి ఐదేళ్ళకూ సాధారణ ఎన్నికలు నిర్వహింపబడును).

SET : 57 ....tal

fatal : ప్రాణాంతకమైన; వినాశకరమైన; deadly; destructive; mortal.

Ex. : Malasree met a fatal car accident (మాలాశ్రీ ప్రాణాంతకమైన కారు ప్రమాదమునకు గురైనది).

brutal : క్రూరమైన; కఠినమైన; మృగప్రాయమైన; savage, cruel, inhuman.

Ex. : Generally lock-up deaths will occur due to brutal beating by policemen (సాధారణముగా లాకప్ చావులు పోలీస్‌వారి క్రూరమైన దెబ్బల వలననే ఏర్పడ గలవు).

marital : పెండ్లి సంబంధమైన; భర్తకి సంబంధించిన; matrimonial; pertaining to husband.

Ex. : Prince Charles and Princess Diana have marital differences (ప్రిన్స్ ఛార్లెస్ మఱియు ప్రిన్సెస్ డయానా పెండ్లిసంబంధ విభేదము లను కలిగియున్నారు).

accidental : ఆకస్మికమైన; అకస్మాత్తుగా జరిగిన; విశేష ధర్మమైన; happening by chance or accident; unexpected.

Ex. : Radhika has an accidental meeting with her divorced husband. (రాధికకు విడాకు లిచ్చిన తన భర్తతో ఒక ఆకస్మిక కలయిక సంభవించెను).

incidental : సంభవించెడు; కలిగెడు;దేనికేని అవశ్యకమైన;happening; casual.

Ex. : If we travel with children, there will be more incidental expenses (మనము పిల్లలతో ప్రయాణము చేసేటపుడు సంభవించు ఖర్చులు అధికముగా వుంటాయి).

ornamental : అలంకారప్రాయమైన; శృంగారముగానున్న; అంద మిచ్చెడు: decorative; beautifying; adorning.

Ex. : Sudhakar likes ornamental articles (సుధాకర్ అలంకార ప్రాయమైన వస్తువులను ఇష్టపడును).

SET : 58 ....cial

social : స్నేహభావముగల; కలుపుగోలు తనముగల; సంఘ సంబంధ మైన; companionable; friendly; sociable.

Ex. : 1) Gayatri is social with her guests (గాయత్రి తన అతిథు లతో కలుపుగోలుగా నుండును). 2) Man is a social animal (మాన వుడు సంఘజీవి).

special : అసాధారణమైన; ప్రత్యేకమైన; ఒకందుకు ప్రత్యేకించిన;peculiar; extraordinary; not general; not common.

Ex. : 1) Meenakshi has special taste in music (మీనాక్షి సంగీతముపై ప్రత్యేక అభిరుచిని కలిగియుండెను). 2) Madhuri is taking special care regarding her children's education (మాధురి తన పిల్లల చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకొనుచున్నది).

especial : విశిష్టమైన; ముఖ్యమైన; ప్రధానమైన; exceptional; prominent, particular.

Ex. : Prabhakar gives especial importance to single number lottery tickets (ప్రభాకర్ సింగిల్ నంబర్ లాటరీ టికెట్స్‌కు విశిష్ట ప్రాధాన్యత నిచ్చును).

judicial : న్యాయ సంబంధమైన; నిష్పక్షపాతమైన; impartial; discriminating.

Ex. : Justice Shaw used to see every thing through judicial out look (జస్టిస్ షా ప్రతిదీ న్యాయసంబంధ దృష్టితో చూచుచుండును).

prejudicial : హానికరమైన; విరుద్ధమైన; ప్రతికూలమైన; hurtful; causing prejudice; injurious.

Ex. : Smoking is prejudicial for health (పొగత్రాగుట ఆరోగ్యమునకు హానికరమైనది).

SET : 59 ....ficial

official : అధికార సంబంధమైన; కచ్చేరి సంబంధమైన; వ్యవహార సంబంధమైన; ఉద్యోగ సంబంధమైన; done or confirmed by people in authority; pertaining to an office; proceedings from the proper authority.

Ex. : 1) Jayalalitha has gone to Delhi on official work (జయలలిత అధికార సంబంధమైన పనిపై ఢిల్లీ వెళ్ళియుండెను). 2) Anand is waiting for an official order regarding his transfer (ఆనంద్ తన బదిలీకి సంబంధించినఅధికార ఉత్తర్వుకొఱకుఎదురుచూచుచుండెను).

artificial : కృత్రిమమైన; కల్పితమైన; మనుష్యకృతమైన; made by man; not natural.

Ex. : Anuradha's hospitality is artificial (అనూరాధ ఆతిథ్యము కృత్రిమమైనది).

beneficial : ప్రయోజనకరమైన; లాభకరమైన; మేలుకలిగించెడు; మంచి చేసెడు; having good effects; profitable; advantageous; doing or producing good.

Ex. : Bathing twice a day is beneficial to health. (రోజుకు రెండు సార్లు స్నానము చేయుట ఆరోగ్యమునకు ప్రయోజనకారి).

superficial : ఉపరిభాగ సంబంధమైన; పై; పైపై; మీదిమీది; బాహ్యమైన; లోతుగా చొరని; shallow; not deep or profound; on the surface only.

Ex. : Kumar has superficial knowledge (కుమార్ పైపై [మిడిమిడి] జ్ఞానము గలవాడు)

SET : 60 ....tial

initial : తొలి; మొదటి; ప్రారంభపు; ప్రథమమైన; commencing; at the begining.

Ex. : Hemamalini suffered a lot to get chances at the initial stage of her acting (హేమమాలిని తన నటనా జీవితపు తొలిదశలో అవకాశముల కొఱకు అనేక ఇబ్బందులు పడినది).

partial : అసంపూర్ణమైన; పక్షపాతముగల; కొంతభాగమైన; incomplete; imperfect; forming only a part; showing too much favour to one person or side.

Ex. : 1) Tiger Balm gives only partial relief to head-ache (టైగర్ బామ్ తలనొప్పికి అసంపూర్ణఉపశమనమును మాత్రమే ఇచ్చును). 2) The examiner is partial towards pretty girl students. (పరీక్షాధికారి చక్కని విద్యార్థినులపట్ల పక్షపాతముగా ఉన్నాడు).

impartial : నిష్పక్షపాతమైన; న్యాయమైన: సర్వసమమైన; equitable; fair; not favouring one more than another.

Ex. : The teachers should be impartial towards their students (ఉపాధ్యాయులు తమ విద్యార్థుల ప నిష్పక్షపాతముగా నుండవలెను).

essential : ఆవశ్యకమైన; ముఖ్య న; అగత్యమైన; indispensable; substantial; fundamental; card nal.

Ex : 1) Governer's report is essential to declare President's rule in a state (ఒక రాష్ట్రములో అధ్యక్షపాలన విధించుటకు గవర్నర్ రిపోర్ట్ ఆవశ్యకమైనది). 2) Many people think that wealth is essential for happiness (ఆనందానికి సంపద అగత్యమైనదని చాలా మంది అనుకొందురు).

potential : సంభవింపదగిన; శక్తిగల;శక్యమైన; possible; powerful; not in actuality; latent.

Ex. : Felling trees is a potential danger to environment (చెట్లు పడగొట్టటం మూలముగా పర్యావరణమునకు ప్రమాదము సంభవించును). 2) Kambli is a potential cricket playar (కాంబ్లి శక్తిగల క్రికెట్ క్రీడాకారుడు).

substantial : నిజమైన; బలమైన; గట్టి; అనల్పమైన; సారవత్తైన; real; actually existing; large; solid and strong; true; veritable.

Ex. : 1) Congress condidates had substantial reasons for their defeat (కాంగ్రెస్ అభ్యర్థులు తమ ఓటమికి బలమైన కారణములను కలిగి యుండిరి). 2) Rajiv Gandhi Foundation has substantial funds for their social welfare activities [రాజీవ్‌గాంధి ఫౌండేషన్ తమ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు అనల్పమైన నిధులను కలిగియున్నది].

SET : 61 ....ctual

actual : నిజమైన; వాస్తవమైన; యథార్థమైన; తథ్యమైన; real;existing; not imaginary; true.

Ex. : Jayaram is the actual owner of this car (జయరామ్ ఈ కార్‌కు నిజమైన యజమాని).

factual : వాస్తవికమైన; తాత్వికమైన; containing facts.

Ex. : Venkatesh maintains factual accounts of his income (వెంకటేష్ తన ఆదాయమునకు సంబంధించిన వాస్తవికమైన లెక్కలను నిర్వహించును).

punctual : సరిగా; నిర్ణీతకాలమందైన; నిర్ణయకాలమును పాటించెడు; నియమిత సమయము తప్పని; done exactly at the appointed time; neither early nor late; at the time fixed.

Ex. : 1) State transport buses are punctual in Tamilnadu (తమిళనాడులో స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ బస్‌లు నియమితసమయము తప్పనివి) 2] Subha is very punctual in attending office (శుభ ఆఫీస్‌కు హాజరగుటలో నిర్ణీత కాలాన్ని బాగా పాటిస్తుంది).

intellectual : బుద్ధి సంబంధమైన; బుద్ధివల్లనైన; బుద్ధికి పని ఇచ్చెడు; తెలివిగల; బుద్ధికుశలతగల; గ్రహించు శక్తిగల; of the intellect;having or showing good reasoning power.

Ex. : 1) Aravinda is an intellectual student (అరవింద బుద్ధి కుశలతగల విద్యార్థిని). 2) Generally parents like intellectual children (సాధారణముగా తల్లిదండ్రులు తెలివైన బిడ్డలను ఇష్టపడుదురు).

SET : 62 ....tual

mutual : అన్యోన్యమైన; పరస్పరమైన; ఇతరేతరమైన; ఒకరికొకరు చేసెడు; ఒకరియందొకరికి గల; reciprocal; interchanged; shared; exchanged equally.

Ex. : 1) There is mutual co-operation between Manjula and Rajini (మంజుల, రజనిల మధ్య పరస్పర సహకారము వున్నది). 2) Ravi and Raghava are mutual friends (రవి, రాఘవ అన్యోన్యమిత్రులు).

eventual : తుదకు సంభవింపబోవునట్టి; తుదకయ్యెడు; ఫలితముగా ఏర్పడెడు; అనుషంగికమైన; happening as a final result or consequence; happening in the end; ultimate; final; consequential; resulting.

Ex.: The Government paid the eventual loss to the flood affected people (బాధితులైన ప్రజానీకానికి ప్రభుత్వము వరదల ఫలితముగా ఏర్పడిన నష్టమును చె ంచెను).

habitual : వాడుకయైన;అలవా న;మామూలైన;customary;common; accustomed; usual; acting y habit.

Ex. : 1) Gangaram is a habitual thief (రంగారాం అలవాటై దొంగ). 2) Kesav took his habitual walk before bed. (కేశవ పడకకు ముందు మామూలుగా నడిచే నడకను నడిచినాడు).

spiritual : ఆత్మసంబంధమైన; ఆధ్యాత్మికమైన; పారమార్థికమైన; ఐహి! మైన; నిరాకారమైన; of one's spirit or soul; incorporeal; immaterial; pertaining to the soul; not worldly or temporal;

Ex.: 1) Swetha used to do spiritual exercises(శ్వేత ఆత్మసంబంధమైన అభ్యాసములు చేయుచుండును). 2) Saibaba is a spiritual teacher (సాయిబాబా ఆధ్యాత్మిక గురువు). 3) Vivekananda understood the spiritual form of God (వివేకానందుడు దేవుని నిరాకారమును అవగతము చేసికొనెను).

SET : 63 ....sual

usual : సాధారణమైన; వాడుకైన; సహజమైన; మామూలైన;customary; habitual; ordinary;

Ex. : 1) As usual Pavani visited Mahalakshmi temple [మహా లక్ష్మి ఆలయమును పావని తన మామూలు ప్రకారము దర్శించెను]. 2] Abhinay came to his office one hour latter than his usual time (అభినయ్ తన మామూలు టైమ్‌కు గంట ఆలస్యముగా ఆఫీస్‌కు వచ్చెను].

casual : దైవాధీనమైన; అచింతితమైన; యాదృచ్ఛికమైన; జాగ్రత్తలేని; ఆకస్మికమైన; accidental; unforeseen; fortuitous; contingent.

Ex. : 1) Devika took casual leave for 3 days (దేవిక మూడు రోజులపాటు యాదృచ్ఛిక సెలవును తీసుకొనెను). 2) Rajesh had a casual glance at the book and found it superb [రాజేష్ పుస్తకము వంక ఆకస్మికముగా చూచినను దానిని గొప్పదిగా కనుగొనెను].

sensual : ఇంద్రియ సంబంధమైన; ఇంద్రియ సుఖవైషయికమైన; విషయాసక్తుడైన; pertaining to the senses; carnal; fleshly; libidinous; voluptuous.

Ex. : 1) Champaka is not so interested in sensual pleasures (చంపకకు ఇంద్రియ సంబంధమైన సుఖములపై అంతగా ఆసక్తి లేదు), 2) As Raj kumar is sensual, he spent his entire property for the purpose (రాజ్‌కుమార్ విషయాసక్తుడగుటచే అందుకొఱకు తన సమస్త సంపదలను వ్యయపఱచెను).

SET : 64 ....ual

equal : సమానమైన; తుల్యమైన; ఈడైన; చాలినంత; తగిన; సమచిత్తము గల; న్యాయమైన; సరియైన; సమమైన: same in magnitude; adequate; the same in size, amount, number etc.; suitable; competent; impartial, just; uniform.

Ex. : 1) Bindu and Anusha got equal marks in English (బిందు, అనూషలు ఆంగ్లములో సమాన మార్కులను పొందిరి). 2) Rajendra and Raghuram are equal partners in the business (రాజేంద్ర మఱియు రఘురాం వ్యాపారములో సమాన భాగస్వాములు).

annual : ప్రతి సంవత్సరము వచ్చెడు; ఏటా జరిగెడు; సాంవత్సరికమైన; yearly; coming or happening every year.

Ex. : 1) Annual examinations will be held yearly once (సాంవత్సరిక పరీక్షలు ఏడాదికి ఒకసారి జరుపబడును). 2) My father's annual income is Rs. 36,000/- (మా నాన్నగారి సంవత్సర

ఆదాయము రూ॥ 36,000/-).

residual : మిగిలిన; అవశిష్టమైన; remaining after a part is taken; remaining of a residue.

Ex. : Prasad paid the residual balance and got his account settled (ప్రసాద్ నిల్వ బాకీను చెల్లించి అతని ఖాతాను సమాప్తము చేసికొన్నాడు).

individual : ఏకమైన; వ్యక్తిగతమైన; ప్రత్యేకముగా ఒకనికి చెందెడు; స్వకీయమైన; pert. to one only; single; one; distinctive; characteristic of a single person; specially for one person or thing.

Ex. : 1) N.T.R.'s style of administration is very individual (N.T.R. పరిపాలనా విధానము చాలా స్వకీయమైనది). 2) Nagaraju's individual expenditure is more than his family's expenditure (నాగరాజు వ్యక్తిగత ఖర్చులు అతని కుటుంబ ఖర్చుల కంటే ఎక్కువ).

SET : 65 ....icit

illicit : అక్రమమైన; న్యాయ విరుద్ధమైన; శాస్త్ర విరుద్ధమైన; తప్పిదమైన; దొంగతనముగా చేయబడిన; prohibited; unlawful; forbidden.

Ex. : 1) Sekhar has an illicit connection with their servant maid (శేఖర్ తమ పని మనిషితో అక్రమ సంబంధము కలిగియున్నాడు). 2) An illicit marriage cannot stand before the court of law (న్యాయస్థానములో దొంగపెండ్లి నిలువజాలదు).

explicit: స్పష్టమైన; వ్యక్తమైన; తేటయైన; స్పష్టముగా చెప్పబడిన; not merely implied; plain; open; stated fully and clearly; definite.

Ex. : 1) Sailaja gave explicit answers in her interview (శైలజ తన ఇంటర్వ్యూలో స్పష్టమైన జవాబుల నిచ్చెను). 2) Satya Saibaba's discourses are mingled with explicit examples (సత్యసాయి బాబా ప్రసంగములు తేటతెల్లమైన ఉదాహరణలతో మిళితమై యుండును).

implicit : మాఱుపలకని; పరిపూర్ణమైన; తిరుగులేని; దృఢమైన; unquestioning; implied though not plainly expressed; complete;

Ex. : 1) Anjana follows her husband with implicit belief (అంజన తనభర్తను పరిపూర్ణవిశ్వాసముతో అనుసరించును). 2) Ramya-

krishna takes the suggetions of the director with implicit dedication (డైరెక్టర్ సలహాలను రమ్యకృష్ణ తిరుగులేని అంకిత భావముతో స్వీకరించును).

SET : 66 ..... tical

optical: దృష్టి విషయమైన; దృష్టి విద్యకు సంబంధించిన; pertaining to sight or vision; visual; of the sense of sight; for looking through.

Ex. : A mirage is an optical illusion (ఎండమావిఒక దృష్టిభ్రమ).

critical : గుణదోష వివేచకమైన; సూక్ష్మ విషయములను కనిపెట్టునట్టి; లేశములను విడువని; సంకటమైన; ఖండించునట్టి; ఆక్షేపించెడి; exact; captious; censorious; fastidious; dangerous; judging and analysing; fault-finding; very serious.

Ex. : 1) Our grand-father's health condition is critical. (మాతాత గారి ఆరోగ్య పరిస్థితి సంకటముగా ఉన్నది). 2) Nethra looks on every thing with a critical eye. (నేత్ర అన్ని విషయములను విమర్శనాత్మక దృష్టితో చూస్తుంది).

identical : అదే; అనన్యమైన; అభిన్నమైన; ఒకే రీతిగానున్న; exactly alike; the same in every detail; very same;

These two are very identical.

Ex. : 1) (ఈ రెండు అన్నింట ఒకటిగా ఉన్నవి). 2) The finger prints of no two persons are identical (వ్రేలి ముద్రలనేవి ఏ ఇద్దరివీ ఒకే రీతిగా నుండవు).

practical : అనుభవము వలన కలిగిన; అభ్యాస సిద్ధమైన; అభ్యాస ప్రాప్తమైన; అనుభవముగల; ఆచరణాత్మకమైన; concerned with practice; derived from practice; experienced.

Ex. : 1) Janakiram is a practical man (జానకిరామ్ అనుభవముగలవాడు). 2) Karunya faced so many practical difficulties in bringing up her children (కారుణ్య తనపిల్లల పెంపకములో అనేక ఆచరణాత్మక ఇబ్బందులను ఎదుర్కొనెను).

hypocritical : కపటియైన; కల్లబొల్లి, కపటమైన; మాయయైన; of hypocrisy; insincere; false.

Ex. : Kalyani exibited hypocritical grief towards her husband's death (తన భర్త మరణముపట్ల కల్యాణి కపట సంతాపమును ప్రదర్శించెను).

S T : 67 ....dical

radical : ఉత్పత్తికి సంబంధించిన;మూలమైన;మొదటి;ఆదిమ; మూలము వఱకు పోయెడు; స్వభావముతో చేరిన; of or from the root or base: thorough; complete; reaching to the foundation; the source of the principles; fundamental; thorough going.

Ex. : Seshan made radical changes in the election process (శేషన్ ఎన్నికల విధానములో మౌలిక మార్పులను చేసెను).

medical : వైద్య సంబంధమైన; ఔషధ సంబంధమైన; pertaining to the science of medicine; the art of medicine; medicinal.

Ex. : Medical Test confirmed Nalini as a patient of cancer. (వైద్య పరీక్ష నళినిని కేన్సర్ రోగిగా నిర్ధారించినది.)

methodical : క్రమబద్ధమైన; ఒక పద్ధతి ననుసరించెడు; systematic; regular; carried out with order; acting in an orderly way.

Ex : The police began the methodical search for the thief (పోలీసులు ఒక క్రమ పద్ధతిలో దొంగను వెదుక నారంభించిరి).

periodical: కాలక్రమమున సంభవించెడు;నియమిత కాలములో వచ్చెడు; happening or returning regularly at certain periods; done at regular intervals; periodic.

Ex. : 1) All the nationalised banks will send periodical reports to the Reserve Bank regarding foreign exchange transactions (జాతీయ బ్యాంక్ లన్నియూ తమ విదేశీ మారక ద్రవ్య లావా దేవీలను గురించి రిజర్వ్ బ్యాంక్‌నకు నియమిత కాల నివేదికలను పంపును). 2) Some schools give much prominence in conducting periodical tests to their students (తమ విద్యార్థులకు నియమిత కాల పరీక్షలను నిర్వహించుటలో కొన్ని పాఠశాలలు అధిక ప్రాధాన్యత నిచ్చును).

SET : 68 ....sical

classical : సాంప్రదాయకమైన; ఘనమైన; శ్రేష్ఠమైన; ప్రయోగసిద్ధమైన; గ్రాంధికమైన; ఆదిభాషలకు సంబంధించి; having the traditional; established from; considered to be of the highest class; pure; refined; of the first class or rank; chaste:

Ex.: Ramu prefers classical music to popular music (నేటి సంగీతము కన్న సాంప్రదాయ సంగీతాన్నే రాము ఎంచుకొంటాడు.

physical : స్థూలద్రవ్యములకు సంబంధించిన; సాకారమైన; ఇంద్రియ గోచర మయ్యేడు; ప్రకృతికి సంబంధించిన; శరీర సంబంధమైన;material; perceived by the senses; bodily; of the body; of things that can be seen or felt; of the laws of nature.

Ex. : 1) Physical strength is necessary for wrestlers(మల్లయుద్ధ వీరులకు శారీరక దారుఢ్యము అవసరము). 2) Playing foot ball is one form of physical exercise. (ఫుట్‌బాల్ ఆడుట ఒక రకమైన శారీరక వ్యాయామము).

whimsical : చపలచిత్తుడైన; చపల చిత్తము గల; విపరీతమైన; చాదస్తుడైన; ఉన్నట్టుండి అభిప్రాయము మార్చుకొనే; breakish; capricious; odd; fantastic; quaint; full of whims; fancy notions; fanciful.

Ex. : 1) Brahmanandam likes whimsical characters (బ్రహ్మానందం చపల చిత్త పాత్రలను ఇష్టపడును). 2) Surekha is suffering with her whimsical husband (సురేఖ తన చాదస్తపు మొగుడితో సతమత మగుచున్నది).

non-sensical : అర్థములేని; అసందర్భమైన; తెలివిలేని; unmeaning; absurd; foolish; senseless; irrational; not making sense.

Ex. : 1) Non-sensical songs will be taught to children in nursery schools (నర్సరీ పాఠశాలలలోని పిల్లలకు అర్థములేని పాటలు నేర్పబడును). 2) Nandagopal is vexed with his wife's non-sensical behaviour (నందగోపాల్ తన భార్య అసందర్భ ప్రవర్తనతో విరక్తి చెందెను).

SET : 69 ....cal

typical : మోస్తరు మరియు మాదిరిని తెలిపెడు; ఉదాహరణమైన; రకము మరియు జాతిని తెలిపెడు; representative; emblematic; having or showing the usual characteristics.

Ex : Swapna wears typical dresses(స్వప్న [అదో] మాదిరి దుస్తులను ధరించును).

logical : తర్క శాస్త్ర సంబంధమైన; న్యాయానుసారమైన; in accordance with the rules of logic; reasonable.

Ex. : By logical thinking Sudhakar succeeded in all fields (అన్ని రంగాలలోనూ తార్కిక యోచనతో సుధాకర్ జయప్రదుడయ్యెను).

magical : మంత్రశాస్త్ర సంబంధమైన; మాయమైన; ఇంద్రజాల సంబంధమైన; produced by the art of magic; fascinating; worked by sorcery.

Ex. : P.C. Sircar is famous in magical art (ఇంద్రజాల కళలో P.C. సర్కార్ సుప్రసిద్ధుడు).

chronical : తీవ్ర; దీర్ఘమైన; lasting a long time; chronic.

Ex. : Veena committed suicide by thinking that her chronical illness will not be cured (తన దీర్ఘకాల అస్వస్థత కుదుట పడదని తలుస్తూ వీణ ఆత్మహత్యకు పాల్పడెను).

numerical : సంఖ్యా సంబంధమైన; belonging to or denoting number; using or consisting of numbers.

Ex. : T.D.P.has numerical strength in the assembly (అసెంబ్లీలో T.D.P. సంఖ్యా బలమును కలిగియున్నది).

reciprocal : అన్యోన్యమైన; పరస్పరమైన; మార్చుగూడిన; ఇతరేతరమైన; given and received in return; mutual; done by each to the other.

Ex. : There is reciprocal understanding between India and Russia (ఇండియా-రష్యాల మధ్య పరస్పర అవగాహన గలదు).

SET : 70 ....ful

awful : విపరీతమైన; భయంకరమైన; ఘోరమైన; తీవ్రమైన; terrible; fearful, frightful; dreadful; horrible.

Ex. : 1) Haripriya is suffering from an awful head-ache (హరిప్రియ తీవ్రమైన తల నొప్పితో బాధపడుచున్నది). 2) There will be awful rush in the market in the mornings (ఉదయ వేళలలో మార్కెట్ నందు విపరీతమైన రద్దీ వుండగలదు).

woeful [woful] : దుఃఖముతో నిండియున్న; వ్యసనగ్రస్తుడైన; దుఃఖమును తెలిపెడు; sorrowful; afflicted; miserable; unhappy; doleful; dismal.

Ex : Woeful looks are seen on the faces of fire victims(అగ్ని బాధితుల వదనాలపై దుఃఖపూరిత దృక్కులు కనబడుచున్నవి).

manful : ధైర్యముగల; ధీరుడైన: brave; determined.

Ex : The soldiers must be manful (సైనికులు ధైర్యముగల వారై యుండవలెను).

joyful : సంతోషముగల; ఆనందభరితుడైన; glad; exulting; happy; gleeful; joyous; delighted;

Ex : As she got 'Best Actress Award', Archana is joyful ('బెస్ట్ యాక్ట్రెస్ అవార్డ్' పొందుటతో అర్చన ఆనందభరితు రాలైనది).

wilful : మూర్ఖపు పట్టుగల; హఠముగల; మొండియైన; తల బిరుసైన; obstinate; stubborn; inflexible;self willed;headstrong;perverse.

Ex. : 1) Ranganayaki is a wilful woman (రంగనాయకి తల బిరుసైన స్త్రీ). 2) Saddam Hussain damaged his country with his wilful deeds (తన మూర్ఖపు చర్యలతో సద్దామ్ హుస్సేన్ తన దేశమును నష్టపఱచెను).

heed-ful : జాగ్రత్తగల; లక్ష్యపెట్టెడు; అక్కఱ చేసెడు; attentive; vigilant; cautious.

Ex : Jyothi is heedful that is why she earned a lot (జ్యోతి జాగ్రత్తగలది కనుకనే పుష్కలముగా సంపాదించెను).

ıeedful : అగత్యమైన; ఆవశ్యకమైన; కావలసిన; necessary;requisite; required.

Ex. : 1) Komala eats as much as needful(కోమల అవసరమైనంత మేరకే ఆరగించును). 2) Chakradhar does the needful for his friends (చక్రధర్ తన మిత్రుల కొఱకు అగత్యమైన దానిని చేయును).

cheerful : ఉల్లాసముగా ఉన్న; సంతోషముగా ఉన్న; gay; joyful; jolly; lively; vivacious.

Ex. : Manoj and Neeraja are very cheerful on their wedding day (మనోజ్, నీరజలు వారి పెళ్ళి రోజున చాలా ఉల్లాసముగా నుండిరి.)

:areful : జాగరూకత గల; జాగ్రత్తగానున్న; సావధానమైన; cautious; heeful; watchful; circumspect; vigilant; attentive; solicitous.

Ex. : 1) Be careful while bringing eggs or glass materials (గ్రుడ్లు గాజు సామానులను తెచ్చునపుడు జాగ్రత్తగా నుండుము).

2) Ladies must be careful while traveling alone (ఒంటరి ప్రయాణములో స్త్రీలు తప్పని సరిగా జాగ్రత్తగా నుండవలెను).

graceful : శృంగారమైన; అందమైన; సుందరమైన; సరసమైన; నాజూకైన; గౌరవమైన: beautiful; elegant; marked by propriety and fitness; becoming; elegant and easy; gracious.

Ex. : Kumari Yamini is a graceful dancer (కుమారి యామిని నాజూకైన నాట్యకారిణి).

grateful : కృతజ్ఞత గల; పొందిన ఉపకారము మఱువని; మేలు తలచెడు, సంతోషముగల;ఇంపైన; pleasing; being thankful; agreeable; delightful.

Ex. : 1) Indians are grateful to Bapuji (బాపూజీకి భారతీయులు కృతజ్ఞులుగా నున్నారు). 2) Nelson Mandela is grateful to all who have helped him in getting independence (స్వాతంత్ర్య సముపార్జనలో తనకు సహకరించిన వారి కందఱికీ నెల్సన్ మండేలా కృతజ్ఞుడుగా నున్నాడు).

hopeful : ఆశ గలిగియున్న; అగునని ధైర్యముగల; నమ్మికొనియున్న; కాగల; బాగుపడెడు;వృద్ధికిరాదగిన; full of hope; expectant; promising; giving a reason for hope; likely to be successful.

Ex. : 1) Shabnam is hopeful of getting a job (షబ్నమ్ ఉద్యోగము రాగలదన్న ఆశను కలిగియున్నది). 2) India's future looks quite hopeful (ఇండియా భవిష్యత్ ఎంతో ఆశాజనకముగా కనిపించుచున్నది).

painful : దుఃఖ పూరితమైన; నొప్పిగా నున్న; నొప్పిగల; నొప్పికలుగజేసెడు; causing pain; full of or attended with pain; afflictive; distressing.

Ex. : 1) Nirmala spent so many painful nights with her husband (నిర్మలతనభర్తతోఎన్నెన్నో దుఃఖపూరితరాత్రులనుగడిపెను).

playful : ఆటలాడెడు; ఉల్లాసము గల; చిలిపి తనము గల; సరసమైన; sportive; fralicsome; gambling; merry; humorous; jocose; full of desire to play; not serious; full of fun.

Ex. : Sandeep is very happy with his playful wife (సందీప్ తన చిలిపి భార్యతో చాలా సంతోషముగా వున్నాడు).

shameful : అపకీర్తి కరమైన; నలుగురిలో సిగ్గు కలుగ చేసెడు; నీచమైన; గర్హ్యమైన; scandalous; bringing shame or disgrace.

Ex. : 1) Mohini is leading a shameful life (మోహిని లజ్జాకరమైన జీవితమును గడపుచున్నది). 2) Maheswar vexed with his wife's shameful behaviour (మహేశ్వర్ తన భార్య నీచ ప్రవర్తనతో విరక్తి చెందెను).

truthful : సత్యవాదియైన; నిజము తప్పని; సత్యసంధుడైన;varacious; in the habit of telling truth.

Ex. : Madhavi's husband is **truthful**(మాధవి భర్త సత్య సంధుడు)

wakeful : మెలకువగానున్న; నిద్రపట్టని; నిద్రరాని;జాగరూకతగానున్న; remaining awake; watchful; vigilant; alert; not sleeping; not able to sleep.

Ex. : 1) Usha Rani spent wakeful nights with her drunkard husband (తన త్రాగుబోతు భర్తతో ఉషారాణి నిద్రపట్టని రాత్రులను గడిపెను). 2) Vasantha is wakeful through out the night (రాత్రంతా వసంత మెలకువగానున్నది).

watchful : అప్రమత్తతతోనున్న; జాగ్రత్తగా నున్న; మెలకువగానున్న; కనిపెట్టియున్న; careful; vigilent; alert and cautious; attentive.

Ex. : 1) Detective Chanakya has watchful eyes (డిటెక్టివ్ చాణక్యకు కనిపెట్టే కనులు కలవు). 2) If you are watchful, your belongings will not be robbed. (నీవు అప్రమత్తతగా ఉన్నట్లైతే, నీకు సంబంధించినవి దొంగిలించ బడవు).

wishful : ఇచ్ఛగల; వాంఛగల; ఆశగల; అపేక్షగల; కోరికను దెలిపెడు; desirous; longing; yearning; wishful; showing desire;

Ex. : Viswanath's wishful thoughts are materialised (విశ్వనాథ్ యొక్క వాంఛాపూరిత యోచనలు కార్యరూపము దాల్చినవి).

fruitful : ఫలవంతమైన; పండెడు; అవంధ్యమైన; గొడ్డుకాని;సఫలమైన; బిడ్డలు కనెడు; producing fruit; productive; fertile; prolific; not barren; successful; producing good results.

Ex. : Jubeda's love affair was fruitful (జుబేదా ప్రణయ వ్యవహారము ఫలవంతమైనది).

pitiful : కనికరముగల; దయగల; జాలిగల; కనికరింపదగిన; దీనస్థితిలో నున్న; వ్యసనము పుట్టించెడు; full of pity; compassionate; kind; pitiable.

Ex. : Somalian people are leading pitiful lives (సోమాలియా ప్రజలు దయనీయ జీవితములను గడుపుచున్నారు).

merciful : దయగల; దయాళువైన; కరుణగల; కృపగల; కనికరముగల; kind; humane; gracious; benignant; clement; tender; having mercy.

Ex. : Kiran Bedi is merciful towards prisoners (ఖైదీల పట్ల కిరణ్ బేడి దయాళువుగా నున్నది).

plentiful : విస్తారమైన; సమృద్ధియైన; సమృద్ధిగల; చాలినంతగల; copious; ample; full; abundant; existing in large amounts.

Ex : There are plentiful natural resources in India(ఇండియాలో సహజ సంపదలు సమృద్ధిగా నున్నవి).

rightful : న్యాయమైన; క్రమమైన; స్వామ్యము లేక హక్కుగల; just; lawful; proper; equitable; fair.

Ex. : Harish is the rightful owner of this garden (ఈ తోటకు హరీష్ న్యాయమైన యజమాని).

beautiful : అందమైన; సుందరమైన; చక్కని; ఆనందకరమైన; handsome; elegant; fair; graceful; good-looking; pretty; charming; lovely; attractive; delightful.

Ex.: 1) Sridevi is a beautiful actress(శ్రీదేవి ఒక చక్కని నటీమణి).
2) Those roses are beautiful (ఆ రోజా పువ్వులు అందమైనవి).

eventful : అనేక కార్యములతో నిండినట్టి; అనేక విషయములు జరిగినట్టి; full of or rich in events or occurrances.

Ex. : 1994 was an eventful year (1994 సంఘట [సంచల]నాత్మక సంవత్సరము).

healthful : ఆరోగ్యకరమైన; ఆరోగ్యమైన; well; sound; healthy; wholesome; salubrious; sanitive; good for health; health-giving.

Ex. : Vegetables and fruits are necessary for healthful meal (ఆరోగ్యకరమైన భోజనమునకు కూరగాయలు, పండ్లు అవసరము).

thoughtful : ఆలోచనగల; యోచించెడు; ధ్యానపరుడైన; చింతాశీలుడైన; సావధానమైన; జాగ్రత్తగల; contemplative; meditative; reflective; attentive; discreet.

Ex. : 1) Ravindra is always a thoughtful person (రవీంద్ర ఎల్లవేళలా ఆలోచనా పరుడు). 2) Ambica shares her tastes with her thoughtful husband (అంబిక తన అభిరుచులను చింతాశీలుడైన తన భర్తతో పంచుకొనును).

wonderful : అద్భుతమైన; ఆశ్చర్యకరమైన; surprising; amazing; marvellous; strange; wonderous.

Ex : 1) Gayathri secured wonderful books for her library (తన లైబ్రరీ కొఱకు గాయత్రి అద్భుత గ్రంథములను సేకరించెను). 2) Gokul visited wonderful places with his wife (గోకుల్ తన భార్యతో అద్భుత ప్రదేశములను సందర్శించెను).

disgraceful : అవమానకరమైన; అపకీర్తికరమైన; సిగ్గుకలుగ జేసెడు; shameful; dishonorable; bringing or causing disgrace.

Ex. : Some disgraceful events occured in that guest house (ఆ అతిథి గృహంలో కొన్ని అపకీర్తికర సంఘటనలు సంభవించినవి).

farciful : పరిహాస పూరితమైన; నవ్వు పుట్టించెడు; playful.

Ex. : Pakeeja impressed all with her farciful acting(పాకీజా తన పరిహాస పూరిత నటనతో అందరినీ ఆకట్టుకున్నది).

mindful: జాగరూకతగల; జ్ఞాపకము కలిగియున్న; లక్ష్యముగల; bearing in mind; heedful; regardful; observant;attentive; giving thought and attention to.

Ex. : 1) Himaja is mindful in every thing (హిమజ ప్రతి విషయములోను జాగరూకత గలది). 2) Hemanth is not mindful of his marriage (హేమంత్ వివాహ లక్ష్యము లేనివాడు).

SET : 71 ....cious

auspicious : శుభమైన; అనుకూలమైన; propitious; favourable; prosperous.

Ex. : Several ladies think as friday is an auspicious day (పెక్కు మంది స్త్రీలు శుక్రవారమును శుభమైన దినముగా తలంతురు.)

inauspicious ; అశుభమైన; దుశ్శకునమైన; దురదృష్టమైన; unlucky; unfortunate; ill-omened; not auspicious; unfavourable.

Ex. : Some people think friday credits are inauspicious. (కొందరు ప్రజలు శుక్రవారము నాడు అప్పులివ్వటాన్ని అశుభముగా తలంతురు).

capacious : విశాలమైన; అధికముగా పట్టునట్టి; గొప్ప; పెద్ద; అధికముగా గ్రహించునట్టి [బుద్ధి]; capable; containing much; large; roomy; spacious; comprehensive; able to hold much.

Ex. : Valluvarkottam in Madras is very capacious (మద్రాస్ లోని వళ్ళువర్ కొట్టమ్ చాలా విశాలమైనది).

delicious: రుచిగల; భోగ్యమైన; మధురమైన; ఇంపైన; హితమైన; రమ్యమైన; exquisitely pleasing; delightful; tasteful; dainty; charming; highly pleasing to the taste.

Ex. : 1) Padmini used to serve delicious meal to her guests (పద్మిని తన అతిథులకు రుచి కరమైన భోజనమును వడ్డించు చుండును).
2) Pure ghee gives a delicious smell (స్వచ్ఛమైన నెయ్యి కమ్మని వాసన నిచ్చును).

ferocious : క్రూరమైన; ఉగ్రమైన; భయంకరమైన; భీకరమైన; fierce; grim; cruel; savage.

Ex.: Lion is one of the ferocious animals (సింహము క్రూరజంతువులలో ఒకటి).

gracious : కృపగల; దయాశువైన; అనుగ్రహముగల; సొగసైన; సుందరమైన; merciful; benign; kind; beautiful; kind or polite.

Ex. : Kanchana has gracious looks (కాంచనకృపాదృక్కులు గలది).

suspicious : అనుమానింపదగిన: సంశయముగల; అనుమానపడెడు; సందేహాస్పదమైన; నమ్మరాని; doubtful; questionable; suspectable; having or showing suspicion.

Ex. : 1) Gowri is a very suspicious woman (గౌరి ఒక సందేహాస్పదమైన మహిళ). 2) Raj is suspicious about his wife's character (రాజ్ తన భార్య శీలమును గురించి సంశయించెను).

officious : తనకు సంబంధించని పనులలో ప్రవేశించెడు; అధిక ప్రసంగి యైన; meddlesome; meddling; impertinent; minding other peoples business; volunteering one's services where they are neither asked nor needed.

Ex. : Hemanth disliked the officious manner of his assistant. (హేమంత్ తన సహాయకుని జోక్యము కలిగించుకొనే పద్ధతిని ఇష్టపడ కుండెను).

judicious : తెలివిగల; వివేకముగల; prudent; sagacious; discreet; discerning; well-advised; wise; sensible; showing good sense.

Ex.: Justice Varma's remarks were judicious and right to the oint. (జస్టిస్‌వర్మవ్యాఖ్యలువివేకముగలవి మఱియువిషయ నిర్దిష్టమైనవి).

ET : 72 ....rious

urious : వింతయైన; అపురూపమైన; విశేషమైన; విచిత్రమైన; ఆశ్చర్య కరమైన: తెలిసికొననిచ్ఛగల; జిజ్ఞాసువైన; singular; strange; rare; unusual; desirous to learn; eager to know; inquisitive.

Ex. : Rekha was curious to know cooking (రేఖ వంట చేయ టము ఎలాగో తెలుసుకోవాలన్న కోర్కెతో నుండెను).

serious : గంభీరమైన; గంభీర స్వభావముగల; ఉపేక్షింపరాని; నిజమైన; హాస్యము కాని; అపాయకరముగా ఉన్న; grave; solemn; sober; demure; not light; gay or volatile thoughtful; earnest; real; not jesting or trifling; important; weighty; dangerous.

Ex. : Bharani is in serious condition (భరణి అపాయకరపరిస్థితిలో నున్నది). 2) Ranga is serious in contesting elections (రంగా ఎన్నికలలో నిజముగానే పోటీ చేయును).

furious : కోపము వచ్చిన; ఆగ్రహము గల; రేగిన; ఉగ్రమైన; అల్లరి చేయుచున్న; angry; raging; violent; impetuous; vehement; fierce.

Ex. : 1) On seeing her husband, Sowdamini is very furious (తన భర్తను చూడగానే సౌదామినిఉగ్రరూపము దాల్చినది). 2) Usha is furious at her sister's love affair (ఉష తన సోదరి ప్రణయ కలాపము పట్ల ఆగ్రహము చెందెను).

glorious: దివ్యమైన; ప్రఖ్యాతిగల; ఘనమైన; మహిమ గల; illustrious; noble; excellent; praise-worthy; splendid; rekn wned; deserving great praise.

Ex. : 1) Isn't the sunshine glorious? (సూర్యకాంతి దివ్యమైనది కాదా?)2) K.R Vijaya has a glorious face (K.R.విజయ దివ్యమైన ముఖమును కలిగియున్నది).

notorious : అందరికి తెలిసిన; చెడ్డ విషయములో పేరుపడిన; ప్రసిద్ధమైన; unfavorably known to the public; widely known.

Ex. : Veerappan is a notorious criminal (వీరప్పన్ ప్రసిద్ధ నేరస్థుడు).

laborious : శ్రమ కరమైన; కష్టపడెడు; పాటుపడెడు; ఓపికగల; మిగుల కష్టము కలుగజేసెడు; industrious; diligent; assiduous; toilsome; requiring great effort;

Ex. : Shifting the residence is a laborious process (నివాస మార్పిడి అనునది ఒక శ్రమకరమైన కార్యము).

injurious : హానికరమైన: చెఱుపుజేసెడు; కీడు కలిగించెడు; harmful; hurtful; damaging; pernicious; detrimental; baneful; delerious; causing injury.

Ex. : Smoking is injurious to health (పొగత్రాగుటఆరోగ్యమునకు హానికరమైనది).

luxurious : భోగియైన; సుఖపరాయణుడైన; విలాసాసక్తుడైన; శృంగారమైన; సుకుమారమైన; రుచియైన; భోగ్యమైన; given to or indulging in luxury; supplied with luxuries; ministering to luxury; dainty; delicate; very comfortable.

Ex. : 1) Radha is leading a luxurious life (రాధ విలాసకరమైన జీవితమును గడపుచున్నది). 2) Ranjith is luxurious toward ladies (రంజిత్ స్త్రీల పట్ల భోగిగా నుండును).

mysterious : గూఢమైన; అగోచరమైన;రహస్యమైన;మర్మమైన; secret; occult; dark; incomprehensible; unintelligible; full of mystery; difficult to understand.

Ex. : Mandakini's conduct is very mysterious. (మందాకిని ప్రవర్తన చాలా మర్మమైనదిగా నున్నది).

deleterious : హానికరమైన; చెఱుపు చేసెడు; hurtful; noxious; harmful.

Ex : That seems to be deleterious food (అది చెఱుపైన ఆహారముగా కనిపించుచున్నది).

meritorious : యోగ్యతగల; శ్లాఘనీయమైన; ప్రశస్తమైన; పుణ్యము గల; possessing merit;deserving reward or praise;praiseworthy; having spiritual merit;

Ex. : N.T.R. got a meritorious success (N.T.R. శ్లాఘ్యనీయమైన గెలుపును పొందెను).

multifarious : వివిధమైన; బహురూపమైన; నానా ప్రకారమైన;సర్వతోముఖమైన; many and various; having great variety; manifold; diversified.

Ex. : There are multifarious dresses in that showroom (ఆ షోరూమ్‌లో అనేక రకముల దుస్తులు ఉన్నవి).

SET : 73 .... tious

cautious : జాగరూకుడైన; ముందు జాగ్రత్తగల; wary; prudent; having or showing caution; careful.

Ex. : Seema is more cautious when driving a car (కారు నడిపేటపుడు సీమ ఎంతో జాగరూకతతో ఉంటుంది).

incautious : జాగరూకతలేని; అజాగ్రత్తయైన; unwary; imprudent; acting or done without thinking; not cautious.

Ex. : Suresh was dismissed from service for his incautious actions (సురేష్ తన అజాగ్రత్త చర్యల వలన ఉద్యోగమునుండి తొలగించబడెను).

ambitious : ఆశగల; ఉన్నత స్థితిని కోరెడు: అత్యాశగల; excessively or greatly desirous of power, honour etc.;

Ex. : Fathima is very ambitious that she win in the contest (ఆ పోటీలో జయింతునని ఫాతిమా ఎంతో ఆశగా ఉన్నది).

nutritious : పోషకమైన; పుష్టికరమైన; ఆహారప్రదమైన; బలకరమైన; nutrimental; nourishing; having high value as food.

Ex. : Manjula is feeding nutritious food to her children. (మంజుల తన బిడ్డలకు పుష్టికరమైన ఆహారము పెడుతుంది.)

propitious : ప్రసన్నమైన; అనుకూలమైన; అనుగ్రహము గల; కృపగల; kind; gracious; merciful; auspicious; convenient: favourable; well- disposed.

Ex. : The weather is propitious for the journey (ప్రయాణమునకు వాతావరణము అనుకూలముగా నున్నది).

solicitious : అక్కఱగల; ఆతురముగల; చింతగల; విచారముగల; చింతాక్రాంతుడైన; అపేక్షగల; కోరికగల; anxious; concerned; uneasy; full of anxiety or concern; eager; desirous.

Ex. : 1) Why should you be solicitious about her? (ఆమెకోసము నీవు ఎందుకు ఆతృత పడెదవు?). 2) They are not solicitious to please him (అతనిని సంతోష పెట్టవలెనన్ చింత వారికి లేదు).

superstitious: మూఢభక్తిగల; మూఢనమ్మికగల; blindly; credulous; showing or resulting from superstition.

Ex. : Chandrika has always been very superstitious towards her husband (చంద్రిక తన భర్తపట్ల ఎల్లవేళలా మూఢ భక్తితో వుంటుంది).

contentious : కలహప్రియుడైన; వివాదశీలుడైన; వ్యాజ్యమాడెడు; quarrelsome; disputatious; pugnatious; litigious; quarrelsome; characterised by heated argument or statement.

Ex. : 1) This will be contentious issue if brought before the people (ప్రజల ముందుకు ఈ విషయము తీసుకుపోతే వివాదాస్పదము కాగలదు). 2) Raju's contentious spirit made him an unwelcome guest whenever he appeared (రాజు ఎప్పుడు కనపడినా అతని కలహ ప్రియతత్వము వానిని అప్రియమైన వానిగా చేస్తుంది).

